## రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్స్ పోటీల్లో చిత్తూరుజిల్లా జట్టు ప్రతిభ

మదనపల్లె, నవంబర్ 7 ప్రభాతవార్త :



రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 హాకీ పోటీల్లో చిత్తూరుజిల్లా బాలుర జట్టు ప్రతిభ కనపరిచినట్లు ఉమ్మడి చిత్తూరుజిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శులు వసంతవాణి, బాబు, వసంతలు తెలిపారు. గురువారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సౌత్ మోపూరులో జరిగిన 68వ అండర్-17హాకీ రాష్ట్ర స్థాయి పోటీల్లో చిత్తూరుజిల్లా జట్టు ప్రతిభ కనపరచి ద్వితీయ స్థానం సాధించిందన్నారు. మొదటి లీగ్ పోటీల్లో నెల్లూరు, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జట్లుపై గెలుపొంది క్వార్టర్‌ఫైనల్స్‌లో ప్రవేశించి అనంతరం క్వార్టర్ ఫైనల్స్‌లో విశాఖపట్టణంతో సెమీఫైనల్, సెమీ ఫైనల్‌లో వెస్టుగోదావరి జట్టుపై గెలిచి ఫైనల్‌కు అర్హత సాధించిందన్నారు. ఫైనల్స్‌లో కూడా కడపతో తలపడి 3-0గోల్స్‌తో ద్వితీయస్థానం సాధించిందన్నారు. వీరి గెలుపుకు కృషి చేసిన కమిటీ సభ్యులకు, కోచ్‌లకు, మేనేజర్లు శల్వాపాండెన్, నరేష్‌బాబు, రెడ్డిశ్రీనివాస్, నాగరాజును అభినందించారు. జట్టు ఎంపిక ఉమ్మడి చిత్తూరుజిల్లా మదనపల్లె మండలం సిటిఎంలో ఎంపికైన జట్టున ద్వితీయస్థానంలో రావడం సంతోషకరమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజినేయులు, పిఈటి నాగరాజులు హర్షం వ్యక్తం చేశారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 08 నవంబర్ 2024


## శాంతిభద్రతల పరిరక్షణకు సమిష్టిగా కృషి చేయాలి

కడప క్రైం, నవంబరు 7, ప్రభాతవార్త:



జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఇన్‌ఛార్జి ఎస్పీ బాధ్యతలు చేపట్టిన అనంతరం పోలీసు అధికారులతో పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎలాంటి సమస్యలు గుర్తించినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టే వారిపై నిఘా ఉంచాలని, అలాంటి పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం)లో వచ్చే ఫిర్యాదులను అత్యధిక ప్రాధాన్యతతో నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) కె.ప్రకాష్‌బాబు, అదనపు ఎస్పీ (ఏఆర్) బి.రమణయ్య, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

### కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో

# కుర్చీ పోరు..

### మేయర్‌తో వాగ్వివాదానికి దిగిన కడప ఎమ్మెల్యే..

### ఎమ్మెల్యే తీరుకు నిరసనగా పాలకవర్గం వాక్ అవుట్..



కడప కార్పొరేషన్, నవంబర్ 7 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలపై చర్చించాల్సిన కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో పాలకవర్గం, మేయర్, అధికార పార్టీ ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ప్రజా సమస్యలు అటకెక్కాయి. కార్పొరేషన్‌లో అవినీతి చోటు చేసుకుందని, దీనిని ఎక్కడ లేవనెత్తుతామోనని భయపడి, మహిళా ఎమ్మెల్యేకి ఇవ్వాల్సిన మర్యాద ఇవ్వకుండా కుర్చీల ఆట ఆడారని ఎమ్మెల్యే మాధవి విమర్శించారు. మేయర్ పై ఎమ్మెల్యే అవినీతి ఆరోపణలు చేయడంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం కొనసాగింది. గురువారం కడప నగరపాలక సంస్థలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఎక్స్ అఫీషియల్ నెంబర్‌గా సభకు హాజరైన ఎమ్మెల్యే మాధవి రెడ్డి కి వేదిక పైన కుర్చీ లేదని నిలబడి తమ నిరసన తెలియజేశారు. మైక్ తీసుకుని సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాధవి మాట్లాడారు. అజెండాకు సంబంధించిన అంశాలు కాకుండా ఇతర అంశాలు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉండడంతో మేయర్, కార్పొరేటర్లు అభ్యంతరం తెలిపారు. లేచి నిలబడి నిరసన తెలిపారు. ఎక్స్ అఫీషియో మెంబర్‌గా వచ్చాను, ప్రజా సమస్యలపై మాట్లాడుతూ ఉన్నాను, అడ్డు తగల వద్దని కోరారు. దీంతో అజెండా ప్రకారము వెళ్లాలని సభ్యులు కోరారు. గతంలో తనను గౌరవించిన కార్పొరేటర్లు ఇప్పుడు ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా దాడికి ప్రయత్నిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మద్దతు తనకు ఉందని, మహిళా ఎమ్మెల్యేను అవమానిస్తే మహిళలదరినీ అవమానించినట్లేనని చెప్పారు. అవినీతి బయటపడుతుందనని అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. పదేళ్లుగా మేయర్‌గా ఉన్న మహిళా సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, ఎమ్మెల్యేగా ఒక మహిళ మాట్లాడుతూ ఉంటే అడ్డు తగులుతున్నారన్నారు. వైసిపి కార్పొరేటర్లు గోల చేయడంతో సభ రసా బసగా మారింది. మేయర్, కార్పొరేటర్లు వాకౌట్ చేసి సభ నుంచి వెళ్లిపోయారు. కార్పొరేషన్ ఎదుట టిడిపి నాయకులు మేయర్ పై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమావేశం వాయిదా అనంతరం మేయర్ తన ఛాంబర్‌లో పాత్రికేయులతో మాట్లాడారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి తీరు సభలో సరిగా లేదన్నారు. కథ సమావేశంలో ఆమెను గౌరవించామని గుర్తు చేశారు. వైసిపి కార్పొరేటర్ల పై వ్యక్తిగత విమర్శకు దిగారని, అవినీతి ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబుట్టారు. ఈ సభలో రూల్స్ ప్రకారమే నడుచుకున్నామని చెప్పారు. ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ఎమ్మెల్యే వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైన విధానం కాదన్నారు. గతంలో ఇలాంటి వాతావరణం కడపలో ఎన్నడూ లేదన్నారు.



## నిష్పక్షపాతంగా విధులు నిర్వహించినందుకే ఎస్పీ బదిలీ

### మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు నవంబర్ 7 ప్రభాతవార్త



కడప జిల్లాలో నిజాయితీగా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించినందుకు కూటమి ప్రభుత్వం ఎస్పీ హర్షవర్ధన్ రాజును బదిలీ చేసిందని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక వైసీపీ నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ఎవరు ఏ తప్పు చేసిన అందుకు తగిన కేసులు నమోదు చేయాలని ఇలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లోను కాకుండా విధులు నిర్వహించాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజు జిల్లాలో పనిచేస్తున్న పోలీసులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. అందుకే ఎస్పీ హర్షవర్ధన్ రాజు వచ్చిన నాలుగు నెలలకే జిల్లా శాంతి భద్రతలను అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడంలో 80 శాతము విజయవంత మయ్యారని అన్నారు. కానీ జిల్లాలోని కూటమి పార్టీల నాయకులకు ఎస్పీ హర్షవర్ధన్ రాజు వ్యవహార శైలి నచ్చలేదని కూటమి నాయకులు చెప్పినట్లుగా విధులు నిర్వహించడం లేదని ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారన్నారు. జిల్లా ఎస్పీని బదిలీ చేయాలంటే సామాన్యంగా రెండు సంవత్సరాల అనంతరం సాధారణ బదిలీలు కానీ అవినీతి ఆరోపణలు ఉన్న అధికారులపై బదిలీలు ఉంటాయని కానీ ఎలాంటి కారణం లేకుండా ఎస్పీని బదిలీ చేయడం దురదృష్టకరమన్నారు. కేవలం ఓటమి నాయకుల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుగా నిలిచారన్న కారణమే తప్ప మరొకటి కాదన్నారు. ఆరు సంవత్సరాల క్రితం వైసిపి సోషల్ మీడియా ప్రతినిధి రవీంద్రారెడ్డి పై పెట్టిన కేసును సాకుగా చూపించి ఎస్పీది బదిలీ చేస్తారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కూటమి నాయకులకు వ్యతిరేకంగా పనిచేస్తూ వైసిపికి అనుకూలంగా పనిచేస్తున్నారని తప్పుడు కారణాన్ని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఏదేమైనా నీతి నిజాయితీ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి ప్రజాస్వామ్యబద్ధంగా శాంతి భద్రతలను కాపాడిన ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు జిల్లా ప్రజల తరఫున సెల్యూట్ చేస్తున్నానని ఆయన అన్నారు. కూటమి నాయకుల తీరు తమకు నచ్చేలాగా పనిచేస్తే మంచి అధికారి అని లేదంటే వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్నారన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎస్పీ హర్షవర్ధన రాజు బదిలీతో జిల్లాలో కూటమి నాయకుల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డు అదుపు ఉండదని మద్యం వేరులే పారుతుందని ఆయన జోష్యం చెప్పారు. ఈ సమావేశంలో మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ మున్సిపల్ కౌన్సిలర్లు వరుకూటి ఓబులరెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి గుర్రం లావణ్య కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ద్వార్శల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్

కలికిరి, నవంబరు 7, ప్రభాతవార్త:



కలికిరి మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశించారు. గురువారం కలికిరి ఎంపీడీవో కార్యాలయంలో అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాదర్బార్ (గ్రీవెన్స్) డేలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి వెంటనే ప్రజలకు, రైతులకు న్యాయం చేయాలన్నారు. అదే విధంగా అపార్ ఐడీ జారీ, గృహ నిర్మాణ ప్రగతిపై, నవశకం జాబితాలో బ్యాంక్ ఖాతా, ఆధార్ లింకేజీ, స్కిల్ సెన్సెస్‌పై అధికారులతో సమీక్షించారు. గ్రామాల్లో అధికారులు సందర్శించి ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేసేలా లబ్ధిదారులను చైతన్యం చేయాలన్నారు. బీఎల్ నుంచి ఆర్ఎల్ వరకు నిర్మాణంలో ఉన్న ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణాలు చేపట్టలేని లబ్ధిదారులకు డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ వెలుగు ఏబీఎం దేవసేనను ఆదేశించారు. ఇంటి నిర్మాణ పనులపై రోజూ హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని ఎంపీడీవో భానుమూర్తిరాజును ఆదేశించారు. గ్రామాల్లో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు బర్త్‌సర్టిఫికెట్లు మంజూరు చేయాలన్నారు. విధి నిర్వహణలో ఏ అధికారి అయినా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. అనంతరం కలికిరి పంచాయతీ కొత్తపల్లె లేఅవుట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించి ఇంటి నిర్మాణ పనులు పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. డిసెంబరు నెల లోపు ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేయాలని అలా చేయకపోతే ఇళ్లు రద్దు చేయడం జరుగుతుందన్నారు. పల్లె పండగలో ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులుకూడా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడా మంచినీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భానుమూర్తిరావు, డిప్యూటీ తహసీల్దార్ నవీన్, కలికిరి మండలం సర్వేయర్ రెడ్డప్ప, వాల్మీకిపురం సీడీపీవో భారతి, పంచాయతీరాజ్ డీఈ మధుసూదన్, హౌసింగ్ ఏఈ రమణయ్య, ట్రాన్స్‌కో డీఈ శివయ్య, ఏఈ ముజీబర్ రెహమాన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి, ఏపీవో సుజాత, వ్యవసాయాధికారిణి జీఆర్ మమతారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్ విద్యార్థులు ఆదర్శంగా నిలవాలి

రాయచోటి, నవంబరు 7, ప్రభాతవార్త:



స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఆదర్శంగా నిలవాలని జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం రామాపురం ఆదర్శ పాఠశాలలో స్కౌట్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్కౌట్ స్థాపించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకలకు రామాపురం ఆదర్శ పాఠశాల వేదిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి, అంకిత భావం పెంపొందడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ తోడ్పడుతుందన్నారు. స్కౌట్స్ శిక్షణ ద్వారా విద్యార్థులలో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం అలవడుతుందన్నారు. స్కౌట్స్అండ్ గైడ్స్ సర్టిఫికెట్ ఉన్న వారికి జీవో నెంబరు 27 ప్రకారం విద్యా, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ సౌకర్యం కలుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ విజయలక్ష్మి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర, గైడ్ కెప్టెన్లు చంద్రసేన, శివలీల, రమీజా, కేజీబీవీ ఆదర్శ పాఠశాలల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ సర్వేపై ర్యాలీ

కమలాపురం, నవంబరు 7, ప్రభాతవార్త:



కమలాపురం మండల పరిధిలోని పెద్ద చెప్పలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ సర్వేపై డా.జావలి ప్రసూన, డా.మెహనూరు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏఎన్ఎంలకు ఆశలకు సమావేశం జరిపి ప్రతి గ్రామాల వెళ్లి సర్వెక్స్ క్యాన్సర్ మరియు బ్రెస్టు క్యాన్సర్ ఓవరాల్ క్యాన్సర్ సర్వే ఈ నెల 14వ తేదీ నుంచి 18 సంవత్సరాల నుంచి ప్రతి ఇంటి వద్ద సర్వే నిర్వహించాలని మీరు వెళ్లే గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయకుమారి, సీహెచ్‌వో జయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటా..

కడప క్రైం, నవంబరు 7, ప్రభాతవార్త:

జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు బాధ్యత నెరవేరుస్తానని జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు అన్నారు. గురువారం ఆయన కడప జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీగా జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అధికారి అందుబాటులో లేరని ప్రజలు అసౌకర్యానికి గురికాకూడదని తాను అందుబాటులో ఉంటూ ప్రజల ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వర్రా రవీంద్రారెడ్డిని త్వరలో అరెస్టు చేస్తామన్నారు. ప్రస్తుతం ఆయన కోసం ప్రత్యేక టీంను ఏర్పాటు చేశామని మొబైల్ ఫోన్ ఆఫ్‌లో ఉండడంతో కాస్త ఆలస్యం అయ్యే అవకాశం ఉందని ఏది ఏమైనా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారిని ఎవరినీ వదిలేది లేదని ఆయన హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై నిఘా ఉంచామన్నారు. చట్టాన్ని ఎవరూ ఉల్లంఘించరాదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## అర్హతలు వద్దు - ఐనవారే ముద్దు

రాజంపేట,నవంబర్ 07,ప్రభాత వార్త :

పెద్ద పెద్ద ప్రజక్టుల్లో జరిగే టెండర్ల ప్రక్రియలు అర్హతలు వద్దు ఐనవారే ముద్దు అన్న చందంగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. సంస్థల బడాసార్లు కూడా కావాల్సిన వారికే అర్హతలు పక్కన బెట్టి కట్టబెట్టేందుకు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. పకడ్బందీగా ప్రభుత్వాధీనంలో భారీ నోటిపికేషన్ వదిలి విడుదల చేయాల్సిన టెండర్ల ప్రక్రియ పేరుకే అన్నట్లు కూడా తెలుస్తోంది. టెండర్లు విడుదల చేసి అందులో ఎవరికివ్వాలన్నది కూడా అయినవారికి అధికారులు లోలోపల ఖరారు చేస్తున్నట్లు కూడా సమాచారం అర్హత ఉన్నవారు టెండర్లో పాల్గొని తక్కువ ధరకు కోడ్ చేస్తే వాళ్లకు దక్కాల్సిన టెండర్లు కూడా అయినవారికి లేకుండా పోతుందేమోనన్న అనుమానాలతో బిడ్ ఓపెన్ చెయ్యకుండా ఉంచుతున్నట్లు కూడా తెలుస్తోంది. టెండర్ తెరిస్తే అన్ని అర్హతలు ఉండి తక్కువ కోడ్‌తో లబిస్తే అయిన వారి కోసం ఏదో ఒక సాకు చూపి బిడ్‌ను ఆపుతున్నట్లు కూడా విశ్వసనీయ సమాచారం ఇదే తరహాలోనే ఏపీఎండీసీ సంస్థ ఆరోగ్య కేంద్రాన్ని నడిపేందుకు గత నెల 19వ తేదీన టెండర్ నోటిఫికేషన్ ఇచ్చింది. దీని కోసం నాలుగు ఏజెన్సీలు కూడా టెండర్‌లో పాలుగొన్నట్లు తెలిసింది. ఈ టెండర్లు చివరి బిడ్ తేదీ కూడా గత నెల 25 సాయంత్రం 5గంటలకే ముగియడం జరిగింది. 2015లో మంగంపేట ఆసుపత్రి నిర్వహణ ఓ కంపెనీకి అప్పటి ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. అయితే 2019 తరువాత వైసిపి ప్రభుత్వం తనకు కావాల్సిన సంస్థకు ఇవ్వడం జరిగింది. ఈ టెండర్ ఈ ఏడాది గత సెప్టెంబర్ 25కే ముగిసింది. సంస్థ యాజమాన్యం ఏటా రెండు కోట్లతో మంగంపేట లోని ఆరోగ్య కేంద్రాన్ని టెండర్లు పిలిచి బిడ్ ఓపెన్ అయి 10 రోజులు దాటినప్పటికీ ఇంతరకూ టెండర్ ఎవరికి దక్కిందన్నది బహిర్గతం చేయకుండా గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. టెండర్లో పాల్గొన్న అర్హత కలిగిన 5 కంపెనీలు రేటు తక్కువ తోనే కోడ్ చేసి టెండర్లు అర్హత పొందినట్లు విశ్వసనీయ సమాచారం అయితే టెండర్లు దక్కిన వారిని ఏదో మెలికలు పెట్టి తిరిగి మళ్లీ ఆ సంస్థకు ఆసుపత్రి నిర్వహణ టెండరు కట్టబెట్టేందుకు ఆ సంస్థలోని బడా సార్లు బాగానే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఒక దశలో టెండర్ దక్కించుకున్నవారికి గుడ్‌విల్ రూపంలో ముట్టజెప్పి విరమింపజేసేందుకు కూడా ముమ్మర ప్రయత్నాలు సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రుచి మరిగిన వారు వదలి వెల్లరన్న చందంగా గతంలో ఆ సంస్థ నిర్వహించే రోజుల్లో వారి నుంచి అంతో ఇంతో జోబులు నింపుకున్న అప్పటి అధికారులు నేటికీ ఈ సంస్థలో ఉండడంతో ఆ సంస్థకే కట్టబెట్టేందుకు విశ్వ ప్రయత్నం చేస్తుంది అక్కడ నిర్వహించే పాఠశాల కూడా 2015 లో నిర్వహించిన వారితోనే మళ్లీ కొనసాగిస్తున్నారు. ఇదే తరహాలోనే ఆసుపత్రి టెండర్ ఽకూడా కట్టబెట్టితే తమకు అయిన వారు వచ్చి అన్ని రకాలుగా బాగుంటుందన్నా యోచనలో సంస్థ యాజమాన్యం సర్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## వార్తకు స్పందన

- ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోండి.. రక్షణ ఏర్పాటు చేయండి
- రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశం

సంబేపల్లె, నవంబరు 7, ప్రభాతవార్త:



ప్రభుత్వ భూములను కాపాడే దిక్కెవరు శీర్షికన వార్తా దినపత్రికలో గురువారం ప్రచురితమైన వార్తకు జిల్లా కలెక్టర్ శ్రీదర్ చామకూరి స్పందించారు. ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకొని రక్షణ ఏర్పాటు చేయాలని మండల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సంబేపల్లె మండలం మోటకట్ల వద్ద 467 సర్వే నెంబరులో 40 సెంట్లు భూమిని కొందరు ఆక్రమించుకొని చదును చేస్తుండడంతో కథనం ప్రచురితం కావడంతో గురువారం సదరు స్థలాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయికి వెళ్లి ఆక్రమించుకున్న భూమిని స్వయంగా రికార్డులను పరిశీలించారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకొని రక్షణ ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని తహసీల్దారును కలెక్టర్ ఆదేశించారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఇళ్లపై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు ప్రోత్సహించాలి

రాయచోటి, నవంబరు 7, ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా పీఎం సూర్యఘర్ పథకం కింద ఇళ్లపై సోలార్ ప్యానల్ ఏర్పాటును పెద్దఎత్తున ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పీఎం సూర్యఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన పథకం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఈ పథకం అమలు తీరు, విధి విధానాలు, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అంశాలు, ఇప్పటి వరకు ఎవరైనా దరఖాస్తు చేసుకున్నారా, వాటి అమలు తదితరాలలో అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 837 మంది ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్నారని అధికారులు కలెక్టరుకు వివరించారు. గృహాలపైన ఒక కిలో వాట్ పవర్ రూ.30వేలు, 2 కిలో వాట్ పవర్ రూ.30వేలు, 3 కిలో వాట్స్ రూ.78 వేల వరకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. కిలో వాట్ ప్రకారం చెల్లించిన పిదప సోలార్ ప్యానల్స్ అమర్చడం జరుగుతుందన్నారు. 2026-27లోగా ఒక కోటి గృహాలపై ఈ సోలార్ ప్యానల్స్ అమర్చడమే లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీసీఈవో ఓబులమ్మ, నెడ్ గ్యాప్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎల్లారెడ్డి, ఎల్‌డీఎం ఆంజనేయులు, వార్డు కౌన్సిలర్ భారతి, సర్పంచ్ నజీర్‌బాషా, విద్యుత్తు శాఖ డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

## కార్మిక మంత్రికి ఏపి విద్యుత్ కార్మిక సంఘం వినతిపత్రం

యర్రగుంట్ల, నవంబర్ 06, ప్రభాతవార్త:



2012 తర్వాత నిత్య జీవితావసర వస్తువులు, వైద్య ఖర్చులు, పిల్లల చదువులు, బట్టలు ఇతర ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. కానీ వేతనాలు మాత్రం పెరగలేదన్నారు. దాంతో కార్మికులు వారి కుటుంబాలు కనీస అవసరాలు కూడా పూర్తిగా తీర్చుకోలేని పరిస్థితి ఉందన్నారు. కార్మికుల కుటుంబాల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలోని 66షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల చేయాలని ఎపి విద్యుత్ కార్మిక సంఘం అధ్యక్షుడు వెన్నపూస సుబ్బిరెడ్డి రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్‌ని అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. 5ఏళ్లకు ఒకసారి జీఓను సవరించి కనీస వేతనాలు పెంచుతూ నూతన విడుదల చేయాల్సిన జీఓ ఉండగా కాలపరిమితి ముగిసి 8ఏళ్ల దాటిన నేటికి జీఓ సవరణ జరగక కనీస వేతనాలు పెరగక రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కార్మికులు తీవ్ర అసంతృప్తిలో నిరాశలో ఉన్నారని అన్నారు. ఒక్క జమ్మలమడుగు నియోజకవర్గంలోని 5 సిమెంట్, థర్మల్ పరిశ్రమల్లో సుమారు 10వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని రాష్ట్రంలో 26జిల్లాలో లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి సంబంధించిన కనీస వేతనాలు పెంపుదల ఉమ్మడి రాష్ట్రంలో 19.03.2012న జీవో 11 విడుదల చేశారన్నారు. అప్పటి మార్కెట్ ధరలను పరిగణలోకి తీసుకొని అన్‌స్కిల్డ్ కార్మికుడికి 5579 రూపాయల సెమి స్కిల్డ్‌కు 6579 రూపాయలు, స్కిల్డ్‌కు 8079 రూపాయలు కనీస మూల వేతనం నిర్ణయిస్తూ 2012లో రాష్ట్ర ప్రభుత్వం జీఓ 11ను జారీ చేసిందన్నారు. ఇక అప్పటి నుండి 13సంవత్సరాలు దాటినా కార్మికుల కనీస వేతనాలు పెంచలేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా కార్మికుల కనీస వేతనాలను పెంచి కార్మికుల జీవితాల్లో వెలుగు నింపాలని కోరుతున్నామన్నారు. ఈ సమస్య మీద సానుకూలంగా స్పందించిన మంత్రి అధికారుల నుండి రిపోర్ట్ తెప్పించవలసిందిగా తన పీఏను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యం.మోహన్ రావు, యస్.సి శేఖర్, వి.గంగయ్య, షంషేర్ వలి, డి.పుల్లారెడ్డిలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్తును అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

జమ్మలమడుగు, నవంబరు 7, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజలు, రైతులకు ఓ ఓల్టేజ్ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అన్నారు. గురువారం రాజధాని పరిధిలోని తాలాయపాలెం నూతన విద్యుత్తు సబ్ స్టేషన్ నుంచి వరుచవల్ ద్వారా పలు జిల్లాలతో పాటు కడప జిల్లాలోని మైలవరం మండలం తలమంచిపట్నం వద్ద 400 కేవీ సబ్ స్టేషన్ లైన్ పనులకు శంకుస్థాపనతో పాటు మైదుకూరు వద్ద 220 కేవీ సబ్ స్టేషన్ లైన్ల అనుసంధాన నిర్మాణ పనులకు రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు సంబంధిత శాఖల మంత్రులు, కార్యదర్శులతో కలిసి శంకుస్థాపన చేశారు. మైలవరం మండలం తలమంచిపట్నం గ్రామంలో 400 కేవీ నూతన సబ్ స్టేషన్ ఆవరణలో విస్తరణ పనుల కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకాల ఆవిష్కరణ కార్యక్రమానికి కలెక్టర్‌శ్రీధర్ చెరుకూరితో పాటు ముఖ్య అతిథులుగా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఏపీ లిమిటెడ్ సంస్థ (ఏపీ ట్రాన్స్‌కో) తలమంచిపట్నంలో రూ.193.30 కోట్ల వ్యయంతో 98.17 ఎకరాల విస్తీర్ణంలో 400 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం ద్వారా వైఎస్ఆర్ కడప మరియు అనంతపురం జిల్లాలలో ఉత్పత్తి అయ్యే పవన మరియు సోలార్ విద్యుత్తు గ్రిడ్కు అనుసంధానించే పనుల కోసం గురువారం శిలాఫలకాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. నాణ్యమైన విద్యుత్తును అందించే అవకాశం కలుగుతుందన్నారు. రానున్న కాలంలో జమ్మలమడుగు నియోజకవర్గం పారిశ్రామికంగా మరింత అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ప్రధానంగా జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల, దువ్వూరు, పోరుమామిళ్ల, చక్రాయపేట తదితర ప్రాంతాలకు లో ఓల్టేజీ సమస్య తీరటంతో పాటు నాణ్యతతో కూడిన మెరుగైన విద్యుత్తు అందనుందన్నారు. రైతాంగానికి వ్యవసాయ అవసరాల నిమిత్తం పగటిపూట 9 గంటల నిరంతర నాన్యమైన విద్యుత్తు సరఫరా అందనుందన్నారు. అంతేకాకుండా విద్యుత్తు ప్రసారంలో అంతరాయాలను అరికట్టడంతో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో ఉపకేంద్రంతో ఎంతో ప్రయోజనకరంగా మారనుందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ ట్రాన్స్‌కో సీఈ కృష్ణమనాయుడు, ఎస్ఈలు శ్రీనివాసరావు, విశ్వేశ్వరరెడ్డి, శ్రీనివాసరావు, ఏపీఎస్పీడీసీఎల్ రమణ, యువ నాయకులు భూపేష్‌రెడ్డి, ఆయా విద్యుత్తు శాఖల ఈఈలు, ఏఈలు, తదితర ఇంజినీర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## స్మశానానికి దారి కేటాయించండి

సిద్ధవటం, నవంబర్ 7 , ప్రభాతవార్త:



మండల కేంద్రమైన సిద్ధవటం ఇంచార్జి తహసీల్దార్ మాధవి లతకు ఎస్ రాజంపేట ఎస్సీలు తమ గ్రామంలోని స్మశాన వాటికకు దారి సమస్యను పరిష్కారించాలని గురువారం వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం మేరకు వివరాలిలా ఉన్నాయి,సిద్ధవటం మండలం ఎస్. రాజంపేట గ్రామస్తులం మాకు స్మశానం లేక పక్కన వున్న పెన్నా నదిలో శవాలను పాతిపెట్టేవాళ్లము. స్మశాన వాటికకు వెళ్ళడానికి సుమారు 30 సంవత్సరాల కిందట ఉమ్మడి కడప జిల్లా కలెక్టరు తమ గ్రామానికి స్మశానవాటికకు వెళ్ళటానికి దారి రైతు పొలములో నుండి తమకు దారి మంజూరు చేశారు. వారికి భూమి నష్టం జరిగింది. కాబట్టి ప్రభుత్వ భూమి సుమారు 40 సెంట్లు భూమిని ఇవ్వడం జరిగింది. అయితే వారి కుమారుడు ఈ స్మశాన వాటిక దారి మాది ఈ దారిలో వెళితే మర్యాదగా వుండదు ఎవరిని అడిగి పోతున్నారు. తమ గ్రామంలో ఎవరన్నా చనిపోతే మేము ఎక్కడ శవాన్ని పాతి పెట్టాలో తెలియడం లేదు గతిలేక దారి పక్కనే పాతిపెట్టడం జరిగింది. రాబోయే కాలానికి మేము ఎక్కడకి వెళ్ళాలి. అలాగే మా గ్రామంలోని మరియు అడవిలోని వరద నీరు పెన్నా నదిలోకి వెళ్ళడానికి వాగు వుండేది కాని వారు దాన్నీ కూడా పూడిచ్చి పోలాన్ని చేసుకున్నారు. వర్షం నీరు ఎలా వెళ్లలేక మా ఇండ్లలోకి వస్తున్నాయి. ఎస్సీ లు గా వున్న మా మీద కుల వివక్ష చూపుతున్న వారి మీద చర్య తీసుకోని మా గ్రామానికి మీ సమక్షంలో న్యాయం చేయవలసిందిగా ప్రార్థిస్తున్నామని వినతి పత్రంలో వారు పేర్కొన్నారు.

## పదివేల సభ్యత్వాలు నమోదురాష్ట్రంలోనే రెండో స్థానంలో రాజంపేట

సిద్ధవటం నవంబర్ 7 ప్రభాతవార్త:



రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ నిర్ణయించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాజంపేట నుంచి సుమారు పదివేల సభ్యత్వాలు నమోదు చేయడం, రాష్ట్రంలోనే రాజంపేట రెండో స్థానంలో ఉండటం అభినందనీయమని తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి పార్ల రాంప్రసాద్ యాదవ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం లో పార్టీ ఇంచార్జ్ బాలసుబ్రమణ్యం పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీ సభ్యత్వ నమోదులో ముందంజలో నిలబడటం సుగవాసి బాలసుబ్రమణ్యం కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సభ్యత్వ కార్యక్రమానికి సహకరించిన ప్రతి కార్యకర్తకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న బోర్డులను తొలగించండి

పులివెందుల, నవంబరు 7, ప్రభాతవార్త :

పులివెందుల పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్ నుండి పాత బస్టాండు వరకు రోడ్డుకు ఇరువైపులా షాపు యజమానులు ఏర్పాటు చేసుకున్న బోర్డులను వెంటనే తొలగించి ప్రయాణికులు, వాహన రాకపోకలకు ఇబ్బందులు లేకుండా సహకరించాలని షాపు యజమానులకు అర్బన్ ఎస్సై నారాయణ స్వామి సూచించారు. రోడ్డు మీదుకు బోర్డులు పెట్టుకోవడం వలన ట్రాఫిక్ సమస్య ఎదురవుతోందని, సాపు యజమానులు పోలీసులకు సహకరించి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## బాధితురాలి కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తాం

పీలేరు, నవంబరు 07 ప్రభాతవార్తః



కేవి.పల్లె మండలం గోరంట్లపల్లె పంచాయతీ కురవపల్లెకు చెందిన లక్ష్మీదేవి అనారోగ్య కారణంగా గత వారం రోజులు క్రితం ఎస్‌కేఆర్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఆమె ఆరోగ్య స్థితి గమనించిన డాక్టర్లు వారి అనుమతితోనే ఆపరేషన్ చేశారని అయితే దురదష్టవశాత్తు ఆమె మరణించడంతో పలువురు సంఘాల నాయకులు పత్రికలలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదులు ఆదారంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాలతో ఎస్‌కేఆర్ ఆసుపత్రిలో ఉన్న ఆపరేషన్ థియేటర్‌ను డాక్టర్లతో సమావేశం కావడమే కాకుండా బాధితురాలి కుమారుడు నాగేశ్వరరావు సమక్షంలో డీఎంహెచ్‌ఓ కొండయ్యతో కలిసి విచారణ పూర్తిచేశామని, ఇక్కడ జరిగిన విషయాలను పూర్తిగా నివేదిక రూపంలో కలెక్టర్‌కు అందజేస్తామని అదేవిధంగా బాధితురాలి కుమారుడు నాగేశ్వరరావుకు ఇంటి స్థలం మంజూరు చేసేందుకు కలెక్టర్‌కు నివేదిస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో విచారణ అధికారి, బాధితురాలి కుటుంబ సభ్యులు తహశీల్దారు భీమేశ్వరరావు, వీఆర్వోలు రెడ్డిశేఖర్, హేమంత్‌నాయక్, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్

జమ్మలమడుగు, నవంబరు 7, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పర్యటనలో భాగంగా గురువారం మధ్యాహ్నం స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డితో కలిసి జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. అనంతరం జమ్మలమడుగు సీహెచ్‌సీ విస్తరణ కోసం పాత ఎక్సైజ్ కార్యాలయ స్థలాన్ని, ఫైర్ ప్రాంగణంలోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు.

## శిశు రక్షణ దినోత్సవం..

కడప లీగల్, నవంబరు 7, ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ గురువారం కడప టౌన్ కొండాయపాలెంలో గల శిశు గృహంలో శిశు రక్షణ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శిశు రక్షణ దినోత్సవం ప్రాముఖ్యతను తెలిపారు. శిశువుల పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. సకాలంలో వ్యాక్సినేషన్లు వేయించాలలి, పిల్లలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవల పథకం-2015, లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100 తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో శిశు గృహ మేనేజర్ కుమారి, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## శనగ పంట రైతులకు సలహాలు

పెండ్లిమర్రి, నవంబరు 7, ప్రభాతవార్త:

మండలంలోని ఏనుగువారిపల్లె గ్రామంలో గురువారం కడప సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్) శంకర్ నాయక్, మండల వ్యవసాయాధికారి జి.పి.ఓబులేసు రాయతీపైన సరఫరా చేసిన శనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం మండల వ్యవసాయ కార్యాలయంలో సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. మండలానికి 115 క్వింటాళ్ల శనగలు 40% రాయితీతో ఇవ్వడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కావాల్సిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయం పరిశీలన..

జమ్మలమడుగు, నవంబరు 7, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పర్యటనలో భాగంగా గురువారం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఆర్డీవో సాయిశ్రీలతో జమ్మలమడుగులోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినిలతో మాట్లాడారు. వసతి గృహంలో, పాఠశాలలో ఏమైనా సమస్యలుంటే వెంటనే తెలియజేయాలని తెలిపారు. సాంస్కృతిక అంశాలపైన కూడా అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. దిన పత్రికలు చదవాలని తద్వారా కలిగే ఉపయోగాలు తెలిపారు. బాగా చదువుకొని ఉత్తీర్ణత శాతాన్ని పెంచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్, ఎమ్మెల్యేలు విద్యార్థులకు సూచించారు.

## అధికారులు సమన్వయంతో పని చేయండి : సుగవాసి

టి.సుండుపల్లి07,ప్రభాత వార్త :




అధికారులు సమన్వయంతో పని చేయాలని సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు. గురువారం ఆయన సుండుపల్లి మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిదిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రక్షిత మంచినీటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలానికి సుమారు రూ.70 కోట్లతో అభివృద్ది పనులకు ప్రతిపాదనలు సిద్దం చేయడం జరిగిందని అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. అంతే గాకుండా అంగన్వాడీ సెంటర్లకు టాయిలెట్లు మంజూరు అయ్యాయని వాటిని తొందరలో పూర్తి చేస్తిమని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఆయన దృష్టికి తెచ్చారు. జరికోన,చ పించా ప్రాజెక్టులకు కట్ట ఎత్తు పెంచితే నీరు ఎక్కువగా నిలువ ఉంటుందని సుండుపల్లి మండలంలో కొన్ని గ్రామాలకు సాగు నీరు, త్రాగు నీరు వచ్చే అవకాశం ఉందని దీని ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అన్నింటినీ ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతానని వారిని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంమలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీ ఆధ్వర్యంలో ముందరం రాచపల్లిలో 11 నుంచి కార్తీక మాస వారోత్సవాలు

రాజంపేట అర్బన్, నవంబర్ 07, ప్రభాతవార్త:



తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మందరం రాచపల్లిలో కార్తీక మాస వారోత్సవాలను నిర్వహించనున్నారు. టీటీడీ మన గుడి కార్యక్రమాలలో భాగంగా ఈనెల 11 నుండి 17వరకు ప్రతిరోజు సాయంత్రం ధార్మికోపన్యాసాలు, భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మందరం రాచపల్లి ఉమా మహేశ్వర ఆలయ కమిటి ప్రతినిధి సంపత్ కృష్ణయ్య జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపి బాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, అధ్యాత్మిక ప్రవాచకులు కొత్త నరసింహులు తదితరులు గురువారం సాయంత్రం కార్యక్రమాల వివరాలతో కూడి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సంపతి నరసింహులు, మిరియం చిన్నయ్య, బండారు వెంకటరమణ, పెంచలయ్య, సంగరాజు నవీన్ రాజు, నర్సమ్మ, ఆది లక్ష్మమ్మ, తాళ్లపాక రాజయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కూనవారి పల్లిలో ఉచిత పశు వైద్య శిబిరము

ఖాజీపేట, నవంబర్ 06, ప్రభాతవార్త:



ఖాజీపేట మండలం కూనవారి పల్లి గ్రామంలో గురువారం నాడు ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. కడప పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ రమణయ్య రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద జరుగుతున్న ఈ పశువైద్య శిబిరానికి హాజరై పశుపోషకులకి తగు సూచనలు, సలహాలు చేశారు. ముఖ్యంగా పశుపోషకులు తమ పశువుల్ని సీజనల్ వ్యాధుల బారిన పడకుండ తగిన జాగ్రత్తలు పాటిస్తూ కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పాలు తీసే సమయంలో ఇరుపూటల పొదుగులని శుభ్రంగా కడగడం వంటి మెళకువలని పాటించాలన్నారు. వ్యాధులు వచ్చాక వైద్యం చేయించడం కంటే పశువులకు సకాలంలో టీకాలు వేయించుకొని తద్వారా వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ ఉచిత పశువైద్య శిబిరంలో 37 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. దూడలకి నట్టల నివారణకు మందులు పంపిణీ చేశారు. ఎదకు రాని పశువులకు మందులు అందజేశారు. ఉచిత పశు వైద్య శిబిరంలో కడప పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డా.రమణయ్య, ఖాజీపేట సహాయ సంచాలకులు డా.మురళీ ఆంజనేయ కొట్టాలు పశువైద్యకారి డా.రామచంద్ర, పశువైద్య సిబ్బంది మణి, జ్యోతి, శివ, గంగయ్య, సుచిత్ర, యుగంధర్‌లు పాల్గొన్నారు.

## కేన్సర్‌పై అవగాహణ కార్యక్రమం

ఖాజీపేట, నవంబర్ 06, ప్రభాతవార్త:



జాతీయ కేన్సర్ అవగాహణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ముబీన్, ఆయేషా సుల్తానాల ఆధ్వర్యంలో సుంకేసుల గ్రామంలోని కస్తూర్బా బాలికల పాఠశాల నందు కౌమర ఆరోగ్యం పై మరియు క్యాన్సర్‌లపై అవగాహణ కార్యక్రమాన్ని మరియు హెల్త్ క్యాంప్‌లను నిర్వహించారు. అవగాహణ కార్యక్రమానికి మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్ర గైనకాలజిస్ట్ డాక్టరు శ్రీ లలిత, కౌమార ఆరోగ్య కౌన్సిలర్ సుబ్రమణ్యంలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గైనకాలజిస్ట్ డా.లలిత మాట్లాడుతూ మన శరీరాలు కణజాలాలు మరియు అవయవాలను ఏర్పరచడానికి ట్రిలియన్ల కణాలతో రూపొందించబడ్డాయని శరీరానికి అవసరం లేకపోయినా కొత్త కణాలు ఏర్పడి పాత కణాలు క్షీణించవలసిన సమయంలో క్షీణించవు. ఈ విధంగా ఏర్పడిన కణాల సముదాయం కంతి లాగా గడ్డలాగా ఏర్పడుతాయి. దీనినే క్యాన్సర్ గడ్డ అని, మారణ కంతి అని, రాచ కురుపు అని అంటారు. బరువులో అర్ధంకాని మార్పులు(హెచ్చు తగ్గులు) అసధారణ రక్తస్రావం లేదా ద్రవాలు స్రవించడం ముఖ్య లక్షణాలని వివరించారు. రక్త పరీక్షలు, స్కానింగ్, ఎఫ్.ఎన్.ఏ.సీ బయాప్సీ పరీక్షల ద్వారా రిగా నిర్ధారణ చేయవచ్చును. రోగ నిర్ధారణ అయిన వెంటనే ఏ మాత్రం నిర్లక్ష్యం చెయ్యకుండా అవసరమైన చికిత్సను వెంటనే చేయించుకోవాలని వారు కోరారు. సమావేశానంతరం కస్తూర్బా స్కూల్, బాయ్స్ హై స్కూల్ మరియు చైతన్య స్కూల్ విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట ఆరోగ్య విస్తారణాధికారి బి.నాగభూషణం, కస్తూరిబా పాఠశాల ఏ.ఎన్.ఎం మలికి రెడ్డి, కళావతి, ఖాజీపేట ఆరోగ్య కేంద్ర ఏఎన్ఎంలు శాంతమ్మ, మహేశ్వరి, వెంకట సుబ్బమ్మ, సునీత, పకృతమ్మ, సిహెచ్‌ఓ కీర్తి మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జాతీయ క్యాన్సర్ దినోత్సవ ర్యాలీ

యర్రగుంట్ల, నవంబర్ 06, ప్రభాతవార్త:



యర్రగుంట్ల మండల పరిధిలోని చిలంకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ క్యాన్సర్ దినోత్సవం సంధర్భంగా డాక్టర్ సాయి చరిత రెడ్డి, డాక్టర్ గణేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ముందస్తూ క్యాన్సర్ నివారణ పరీక్షలు చేయించుకోవాలని, ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని శరీరక శ్రమ, యోగ రెగ్యులర్‌గా చేయాలని, సిగరెట్టు, బిడి, పాన్ అలవాట్లు మానుకొని ఓరల్ క్యాన్సర్ నివారించాలని, తల్లి పాలు సక్రమంగా ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సర్ నివారించవచ్చని ప్రాథమిక ఆరోగ్య సిబ్బందికి అసంక్రామితా వ్యాధులు షుగర్, బీపీ, క్యాన్సర్‌పై అవగాహణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ సుభద్ర, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## అనాథ వృద్ధులకు అన్నదానం

వేంపల్లె, నవంబరు 7, ప్రభాతవార్త :



అనాథ వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు శివకేశవరెడ్డి అన్నారు. ఆయన తండ్రి పుల్లారెడ్డి మూడో వర్ధంతి సందర్భంగా ఆయన రాజీవ్‌నగర్ కాలనీలోని మదర్‌థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అలాగే స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య, మారుతి ప్రసాద్, వేమయ్య పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహణ ర్యాలీ

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 07, ప్రభాతవార్త:



జాతీయ క్యాన్సర్ అవగాహణ దినం సంధర్భంగా అర్బన్ హెల్త్ సెంటర్, శ్రీరాముల పేట నందు క్యాన్సర్ గురించి అవగాహణ సమావేశం మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి భరత్ నారాయణ మాట్లాడుతూ త్వరలో మీ ఇంటి వద్దనే 18సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునికి ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు చేస్తారని, ముందస్తు పరీక్షలు క్యాన్సర్‌ను గుర్తించవచ్చని, కావున ప్రజలందరూ నిర్లక్ష్యం చేయకుండా మా సిబ్బంది మీ దగ్గరికి వచ్చినప్పుడూ సహకరించి క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని, క్యాన్సర్ లక్షణాలు ఏవి అనగా నోటీలో ఎరుపు లేదా తెలుపు మానని పుండ్లు, నాలుక కింద గడ్డలు, రొమ్ములో గడ్డలు, రొమ్ము నొప్పి మరియు రంగు మారడం, చనుమొనులో చీము కారడం, చనుమొన లోపలికి పోవడం, అసాధారణ రక్తశ్రావం, ఋతుక్రమంలో మార్పులు, పొత్తి కడుపులో నొప్పి, ఎటువంటి కారణం లేకుండా బరువు పెరగడం లేదా తగ్గడం, కుటుంబంలో ఇంతకు ముందు ఎవ్వరికైనా క్యాన్సర్ ఉండటం మొదలగునవి వుంటాయని కావున ప్రజలందరు ఇంటింటి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్‌ఖ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌కు ముందస్తు పరీక్షలు చేసుకోవాలి

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 07, ప్రభాతవార్త:



జాతీయ క్యాన్సర్ దినం సంధర్భంగా వైఎంఆర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు క్యాన్సర్‌పై అవగాహణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ నల్లబల్లి హిమబిందు పాల్గొని క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం అన్నారు. ముందస్థు పరీక్ష క్యాన్సర్‌కు రక్ష అన్నారు. మహిళలలో గర్భాశక క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్,మగవారిలో నోటి క్యాన్సర్ లక్షణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అవగాహణ కల్పించారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ తిరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఓఎం సుబ్బారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహణ ర్యాలీ

దువ్వూరు, నవంబర్ 07, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి సురేష్ బాబు, వికసిత, రోషిణి, హేమలత ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహణ దినోత్సవం సంధబ్బంగా దువ్వూరులో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి 3రోడ్ల కూడలి వరకు జరిగింది. ఈ సంధర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ధూమపాణం, మద్యపానానికి దూరంగా ఉండాలని అపుడప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది చంద్రమౌళి, రాజగోపాల్, మేరి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య ఎన్‌జి రంగా జయంతి వేడుకలు

పులివెందుల రూరల్, నవంబరు 7, ప్రభాతవార్త :



ఆచార్య ఎన్‌జి రంగా జయంతి వేడుకలను గురువారం పులివెందులలోని ఆహార విజ్ఞానశాస్త్ర, సాంకేతిక కళాశాలలో ఘనంగా నిర్వహించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.మాధవ, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు ఆచార్య ఎన్‌జి రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేట్ డీన్ మాధవ మాట్లాడుతూ ఎన్‌జి రంగా రైతులు, కౌలు దారుల, వ్యవసాయ కూలీలు, దళితులు, ఇలా గ్రామీణ ప్రాంతాలలో తరతరాలుగా పేదరికంలో నలిగిపోతున్న ప్రతి రంగం వారి కోసం పనిచేశారన్నారు. డాక్టర్ నివేదిత, అధ్యాపకులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ లక్షణాలు గుర్తించిన వెంటనే అశ్రద్ధ చేయకూడదు

వేంపల్లె, నవంబరు 7, ప్రభాతవార్త :

క్యాన్సర్ లక్షణాలుగా గుర్తించిన వెంటనే అశ్రద్ధ చేయకుండా వైద్యుడిని సంప్రదించాలని తాళ్లపల్లె పీహెచ్‌సీ డాక్టర్ స్వాతిసాయి అన్నారు. నేషనల్ క్యాన్సర్ అవేర్‌నెస్ డే సందర్భంగా గురువారం వేంపల్లెలో ర్యాలీ నిర్వహించారు. 2023లో సుమారు కోటి మంది వరకు క్యాన్సర్ బారిన పడి మరణించారన్నారు. ప్రతి రోజూ సుమారు 26వేల మంది వరకు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చర్మంలో గడ్డలు, శరీర బరువులో మార్పులు, మానకుండా పెరుగుతున్న పండ్లు, దీర్ఘకాలంగా దగ్గు వేధించడం వంటి సమస్యలు క్యాన్సర్ లక్షణాలుగా గుర్తించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలని తెలిపారు. దూమపానం, మద్యపానంకు దూరంగా ఉండడం, బయట ఆహారాన్ని తీసుకోకూడదన్నారు. పండ్లు, కూరగాయలు సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిజాముద్దీన్, డాక్టర్ పృథ్వీ, సీహెచ్‌వో వెంకటరత్నం, హెల్త్ ఎడ్యుకేటరు షఫిఉన్నీసా, ఎంపీహెచ్‌ఈవో ఫకృద్దీన్, హెల్త్ సూపర్‌వైజరు వెంకట లక్ష్మి, అరుణదేవి, సీహెచ్‌వో, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

– ఆర్.కె.వ్యాలీలో : ఇడుపులపాయలోని ఆర్.కె.వ్యాలీ క్యాంపస్‌లో గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన క్యాంపస్ డాక్టర్ శ్రీచందన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో క్యాన్సర్ కణాలు ఉంటాయన్నారు. మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గినప్పుడు క్యాన్సర్ కణాలు ప్రబలి ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందన్నారు. మనమందరం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సి.హెచ్.రత్నకుమారి, తిరుపతిరెడ్డి, కోఆర్డినేటరు దీప్తి, తదితరులు పాల్గొన్నారు.

– తొండూరు : తొండూరు మండలంలోని సంతకొవ్వూరు పీహెచ్‌సీ పరిధిలో గురువారం ఉదయం క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఎన్ నాయక్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరిగి 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ చేసి రోగులకు వైద్య సదుపాయం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సూపర్‌వైజరు సుబ్రహ్మణ్యం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మురికి కూపంగా మారిన కోనేరు శుభ్రం

వేంపల్లె, నవంబరు 7, ప్రభాతవార్త :

వేంపల్లెలోని వృషభాచలేశ్వరస్వామి దేవస్థానం కోనేరు మురికి కూపంగా మారింపోవడంతో ఛైర్మన్‌గా నియామకం కానున్న పి.వి.రమణ, దేవస్థాన మాజీ ఛైర్మన్ కొత్తూరు రెడ్డెయ్య, దేవస్థాన సిబ్బంది కలిసి కోనేరులోని చెత్తా, చెదారాన్ని తొలగింపచేశారు.

## ఇన్‌ఛార్జి వీఆర్వోగా నరసింహమూర్తి

తొండూరు, నవంబరు 7, ప్రభాతవార్త :

ఇన్‌ఛార్జి ఇన్‌చార్జి వీఆర్వోగా నరసింహమూర్తి బాధ్యతలు చేపట్టారు. ఇనగలూరులో విధులు నిర్వహిస్తున్న వీఆర్వో మునిప్రసాద్ ముద్దనూరు మండలం కొర్రపాడు గ్రామానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తొండూరుకు విధులు నిర్వహిస్తున్న నరహరమూర్తి ఇనగలూరు ఇన్‌ఛార్జి వీఆర్వోగా గురువారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని రైతులు, ప్రజలు నిత్యం అందుబాటులో ఉంటానన్నారు.

## సమస్యలు పరిష్కరించేందుకే గ్రామసభలు

పీలేరు, నవంబరు 7 ప్రభాతవార్తః



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామసభలలో గతంలో రీసర్వేలో వచ్చిన భూసమస్యల పరిష్కారం కోసం గ్రామసభలు నిర్వహిస్తున్నామని గురువారం మండల పరిధిలోని జాండ్ల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో సుమారు 58 అర్జీలు స్వీకరించామన్నారు. వాటిలో 31 విస్తీర్ణం నందు వ్యత్యాసం, 4 జాయింట్ ఫీల్ విభజన, 5 పట్టాదారు పేరు మార్పు, 01 రాస్తా సమస్య , 01ఆన్‌లైన్ విస్తీర్ణం తొలగించడం, 01 నేషనల్ ఖాతా నుంచి సాధారణ ఖాతా, 01 మిస్సింగ్ సర్వే నెంబరు 08 అర్జీలు వచ్చాయి. భూసమస్యల పరిష్కారం, మ్యుటేషన్, భూములు రీసర్వే, వన్‌బీ , అడంగల్ సమస్యలు తదితర సమస్యలు వచ్చాయని వాటినన్నింటిని సానుకూలంగా పరిష్కరించేందుకు తహశీల్దారుకు నివేదిస్తామని డి.టి. సుబ్రమణ్యం తెలిపారు. ఈసమావేశంలో మండల సర్వేయర్ కిరణ్మయి, గ్రామ సర్వేయర్ మహేష్, వీఆర్వో హేమంత్‌నాయక్,పీలేరు గ్రామ సర్వేయర్లు, పంచాయతీ సెక్రటరీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్యాన్సర్ డే అవగాహన ర్యాలీ

పీలేరు, నవంబరు 07 ప్రభాతవార్తః



క్యాన్సర్ వాధిని ముందే గుర్తిస్తే నివారణ సాధ్యమని అందుకు సంపూర్ణ అవగాహన అవసరమని డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం జాతీయ క్యాన్సర్ దినోత్సవ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ అవగాహన ర్యాలీ కార్యక్రమాలు వారి సిబ్బందితో కలిసి నిర్వహించారు. శ్రీచైతన్య కళాశాల విద్యార్థులకు క్యాన్సర్ రకాలు వాటి తీవ్రత, లక్షణాలు , చికిత్స తదితర అంశాలపై అవగాహన కల్పించి సాధారణ స్థాయికి మించి శరీరంపై అసహజ కణాలను (కణితి) అనుమానించి వ్యాధి నిర్ధారణ అవసరమని వివరించి త్వరలో నిర్వహించే ఇంటింటి సర్వేలో అనుమానిత క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను నమోదు చేయు కార్యక్రమానికి ఆరోగ్య సిబ్బందికి చేయూత ఇవ్వాలని విద్యార్థులను డాక్టర్ కోరారు. మంచిఅలవాట్లతో మనం క్షేమం అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులు ఆశ కార్యకర్తలచే పురవీధులలో ర్యాలీ, కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ రత్నం, ఏఎన్ఎమ్‌లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకతి వ్యవసాయం ఎంతో లాభదాయకం

పీలేరు, నవంబరు 07 ప్రభాతవార్తః

ప్రకతి వ్యవసాయం చేయడం ఎంతో మేలని నాబార్డు డీడీఎం విజయ విహారి అన్నారు. మండలంలోని అయ్యావారిపల్లె గ్రామంలో పుదమి ఎఫ్‌పీఓ సమావేశంకు హాజరు కావడం జరిగింది.ఈసమావేశంలో ఎఫ్‌పీఓ గురించి , ఎఫ్‌పీఓకి నాబార్డు ద్వారా వచ్చు సపోర్టు గురించి తెలపడం, కషాయాలు తయారుచేసే యూనిట్‌ను మంజూరు చేస్తామని చెప్పారు. అనంతరం ప్రకతి వ్యవసాయం చేసిన రైతుల క్షేత్రాలను ఆయన పరిశీలించారు. రైతులతో ఆయన మాట్లాడుతూ నాబార్డు సీఎస్ఎస్ పథకం కింద సహజ వ్యవసాయం, ఎఫ్‌పీఓ మంజూరు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బీవీ.రత్నం, ఎస్ఆర్ బాబు, సుబ్బరామయ్య, స్వాతి, సావిత్రి పెద్ద రెడ్డెయ్య రైతులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకుని మహిళ మృతి

పులివెందుల, నవంబరు 7, ప్రభాతవార్త :

పులివెందుల పట్టణంలోని విజయలక్ష్మి వీధిలో నివసిస్తున్న యాదవకుంట రాజేశ్వరమ్మ(58) అనే మహిళ నిప్పుపెట్టుకుని మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు పట్టణంలోని విజయలక్ష్మి వీధిలో యాదవకుంట సదాశివారెడ్డి, రాజేశ్వరమ్మ అనే దంపతులు చాలా సంవత్సరాల నుండి నివసిస్తున్నారు. వీరికి ఇరువురు కుమారులు ఉన్నారు. గత పదేళ్లుగా రాజేశ్వరమ్మ మానసిక వ్యాధితో బాధపడుతూ ఉంది. ఆమె భర్త రాజేశ్వరికి హైదరాబాదులోని అపోలో తదితర వైద్య కేంద్రాలలో చికిత్స చేయిస్తున్నారు. అయితే గురువారం ఉదయం రాజేశ్వరి తన కుమారుడు ఉద్యోగరీత్యా యూసీఐఎల్‌కి వెళ్లగా భర్త సదాశివారెడ్డి టిఫెన్ తీసుకురావడానికి బయటకు వెళ్లిన సందర్భంలో ఇంటిలో ఉన్న తన దుస్తులు అన్నీ మీద వేసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకుంది. టిఫెన్‌కు వెళ్లిన భర్త సదాశివారెడ్డి ఇంటికి వచ్చే సమయానికి మంటల్లో కాలుతూ ఉన్న భార్యకు మంటలు ఆర్పి వైద్య చికిత్స కోసం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆమె మృతిచెందింది. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మాకు న్యాయం చేయండి అంటున్న ఇసుక ట్రాక్టరు యజమానులు

- ఇసుక ట్రాక్టర్లు రావద్దని అడ్డుకుంటున్న వేంపల్లె వాసి
- పులివెందులలో ట్రాక్టరు యజమానుల ధర్నా

పులివెందుల, నవంబరు 7, ప్రభాతవార్త :

పొట్ట కూటి కోసం ట్రాక్టరు పెట్టుకుని ఇసుక రవాణా చేస్తూ జీవనం గడుపుకుంటున్న మాకు న్యాయం చేయాలని కోరుతూ పులివెందులకు చెందిన ఇసుక రవాణా చేసి జీవనం గడిపే ట్రాక్టరు యజమానులు కడప రోడ్డులోని చందమామ డాబా వద్ద వేంపల్లె నుండి వస్తున్న ట్రాక్టర్లు నిలిపి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ట్రాక్టరు యజమానులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వేంపల్లెకు వెళ్లి అక్కడ ట్రాక్టరుతో ఇసుకతీసుకువచ్చి పులివెందులకు తెచ్చి అమ్ముకుని జీవనం సాగిస్తున్నామన్నారు. కానీ వేంపల్లెకు చెందిన ఒక వ్యక్తి పులివెందుల ట్రాక్టర్లు ఇసుక కోసం రావద్దని.. పులివెందులకు ఇసుక కావాలి అంటే వేంపల్లె వాళ్ల ట్రాక్టర్లే తీసుకువస్తాయని, ఎవరైనా వినయకుండా ట్రాక్టర్లు ఇసుక కోసం వేంపల్లెకు వస్తే ట్రాక్టర్లను తొక్కిస్తానని బెదిరిస్తున్నాడని, అతని దౌర్జన్యాలను అడుకుని మాకు న్యాయం చేయాలని ధర్నా ద్వారా రాజకీయ నాయకులు, అధికారులను ట్రాక్టరు యజమానులు కోరారు.







## బలిజపల్లె గ్రామదేవతను దర్శించుకున్న సుగవాసి

చిన్నమండెం,నవంబర్ 07, ప్రభాతవార్త:



చిన్నమండెం మండల కేంద్రంలోని బలిజపల్లెలో దశాబ్దాల చరిత్ర కలిగిన సపలమ్మ గ్రామ దేవతను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీడీడి పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు దర్శించుకొన్నారు. గురువారం సాయంత్రం బలిజపల్లెలో సపలమ్మ దేవత దగ్గర జరిగే కోళ్ల దేవర మహోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శంకర, సిద్దయ్య, జనార్ధన, నరసింహులు, బాలాజీ, శివ, తోహిద్ ఖాన్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి భక్తులకు నిత్య అన్నదానం

లక్కిరెడ్డిపల్లె,నవంబర్ 07, ప్రభాతవార్త:



మండలంలోని నామాల గుట్టపై నూతనంగా ఏర్పాటు చేస్తున్న అయ్యప్పస్వామి దేవాలయం నందు ఈ నెల 6వ తేదీ నుండి జనవరి నెల 10వ తేదీ వరకు అయ్యప్ప స్వామి భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు చెల్లు గంగరాజు, శివశంకర్‌రెడ్డి, గురుస్వామి, వెంకటేష్, కదిరి నాగేంద్రబాబు, యాగంటి సుధీర్‌కుమార్, కొండూరు గంగాధర్‌రాజులు తెలిపారు. నామాలగుట్టపై వెలసిన శ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్కిరెడ్డిపల్లె డివిజన్ పరిధిలోని రామాపురం, లక్కిరెడ్డిపల్లె, గాలివీడు మండలాలకు చెందిన అయ్యప్ప స్వామి భక్తులు నిత్యం మూడు పూటలా అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దాతలు అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని కోరారు. అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు పేరు పేరునా అభినందనలు తెలిపారు. ప్రతి బుధవారం స్వామివారికి అభిషేక పూజలు ఎనిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గంగయ్య స్వామి, బుజ్జి స్వామి, శ్రీకాంత్ స్వామీ, వేణుస్వామీ భక్తులు పాల్గొన్నారు.

## కూటమి ద్వారానే పంచాయతీలు బలోపేతం



గాలివీడు, నవంబర్ 7(ప్రభాతవార్త):

ప్రస్తుతం ఏర్పడిన కూటమి ప్రభుత్వం ద్వారానే గ్రామ పంచాయతీలు బలోపేతం అవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి పూలుకుంట సర్పంచ్ పార్థసారథిరెడ్డి పేర్కొన్నారు. గురువారం విజయవాడలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీల అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాన్ని ఇష్టానుసారం నిర్వీర్యం చేసిందని పంచాయతీలలో స్వపరిపాలన, సుపరిపాలనకు చోటు లేకుండా చేసి ఆర్థిక విచ్చలవిడితనంతో పంచాయతీల పట్ల బాధ్యతారాహితంగా వ్యవహరించిందని విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే పంచాయతీల అభివృద్ధికి ముందడుగు వేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రస్తుత ప్రభుత్వం పంచాయతీల సిమెంట్ రోడ్లు, మంచినీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు, పార్కులు వంటివి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నదని తెలిపారు.

## మిల్లర్లో ఇరుక్కుని వ్యక్తి మృతి

గాలివీడు, నవంబర్ 7(ప్రభాతవార్త):





పొలం పనులకు వెళ్లి ప్రమాదవశాత్తూ మిల్లర్లో ఇరుక్కుని తలారి హరినాథ(33) మృతిచెందిన విషాద సంఘటన గాలివీడులో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు అరవీటివాండ్ల పల్లెకు చెందిన బుడ్డా రామచంద్ర కుమారుడు బుడ్డా సోమశేఖర్ తన పొలంలో దుక్కులు చేయడానికి చిలకలూరిపేటకు చెందిన తలారి ఆదినారాయణ కుమారుడు తలారి హరినాథను పిలుచుకున్నాడు. బుధవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో సోమశేఖర్ తన ట్రాక్టర్‌కు మిల్లర్ పెట్టి పొలం దున్నసాగాడు. అజాగ్రత్త కారణంగా మిల్లర్ని రివర్స్ చేస్తున్న సమయంలో గమనించకుండా రావడంతో హరినాథ మిల్లర్లో ఇరుక్కుని అక్కడికక్కడే మృత్యువాతపడ్డాడు. జరిగిన సంఘటనపై ఏఎస్ఐ అంజిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## స్థలాన్ని పరిశీలించిన తహసీల్దార్



గాలివీడు, నవంబర్ 7(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని గాలివీడు-కదిరి ప్రధాన రహదారి చిన్న ఏరు పక్కన ఉన్న సర్వే నెంబర్ 1055/3లో 0.14 సెంట్ల భూమి ప్రభుత్వ స్థలమని అందులో చదును చేసి ఇల్లు నిర్మిస్తున్నారని ఫిర్యాదు రావడంతో గురువారం ఆ స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తహసీల్దార్ భాగ్యలత తెలిపారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ సంబంధిత సర్వే నంబర్ 1055/3 పక్కనే ఆర్ అండ్ బీ స్థలం ఉన్నట్లు తెలిపారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ బాలాజీ, వీఆర్ఓ అల్లాబక్ష్, సర్వేయర్లు, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల బాగోగులే అధ్యాపకుల బాధ్యత : ఎల్లటూరి

రాజంపేట,నవంబర్ 07,ప్రభాత వార్త :



పాఠశాలలో చదివే పిల్లల బాగోగులే అధ్యాపకుల బాధ్యత అని రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయ కర్త ఎల్లటూరి శ్రీనివాస రాజు సూచించారు. బుధవారం ఆయన రాజంపేట పట్టణంలోని 1027 మంది బాలికలు చదువుతున్న అతి పెద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ప్రభుత్వం నిర్వహించిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను పర్యవేక్షించి పిల్లలకు వడ్డించే ఆహార నాణ్యతను పరిశీలించారు. బాలికల చదువులు, వారి బద్రత పట్ల ప్రధానోపాధ్యాయురాలును అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న భవనాలను పాఠశాలలోని పిల్లలకు త్రాగునీటి వసతిని మరుగుదొడ్ల సుబ్రతను పరిశీలించి ఈ సందర్భంగా ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మికి, సూచనలిచ్చారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని గురువారం ఆయనే స్వయంగా పిల్లలకు వడ్డించి వాటి వివరాలను వసతులను గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలతో అధిక దిగుబడులు సాధించవచ్చు



ముద్దనూరు .నవంబర్ 07, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలంలోని యామవరం గ్రామంలో రైతులు సాగు చేసిన మినుము పంటను వ్యవసాయ గురువారం నాడు శాస్త్రవేత్తలు కే. వి.కే ప్రోగ్రాంకో ఆర్డినేటర్ డాక్టర్ ఏ.వీరయ్య మరియు ఏరువాక కేంద్రం సమన్వయ కర్త డాక్టర్.కె.అంకయ్య కుమార్, ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్ర వేత్తలు. డాక్టర్. కె.సునిల్ కుమార్ మరియు డాక్టర్.పి.శ్రీవల్లి పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఇష్టానుసారంగా ఎరువులు ,క్రిమిసంహారక మందులు వాడరాదని సూచించారు.ముఖ్యంగా మినుము పంట ను పరిశీలించి సీతా ఫలం ఆకు వైరస్ తెగులు ను గుర్తించి తగు నివారణ చర్యలు పాటించాలని తెలిపారు. నివారణకు గాను డైపన్ థిరాన్ అనే మందును 1.25 గ్రాములు మరియు 13.0.45 అనే నీటిలో కరిగే ఎరువును 10 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి పిచికారి చేయాలని తెలిపారు. గ్రామంలో రైతులు సాగు చేసిన పండ్ల తోటలను పరిశీలించిరైతులకు తగు సూచనలు సలహాలు చేశారు. నేలను సారావంతం చేసుకోనుటకు పచ్చి రొట్టె పైరులను సాగు చేసి పూత దశలో భూమి లో కలియ దున్ని చౌడు నేలలకు కు జిప్సం చల్లుకుంటే మంచి ఫలితం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

చిట్వేలి,నవంబర్ 7,ప్రభాతవార్త:



ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని రూరల్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం సాయంత్రం రాజుకుంట క్రాస్ పోలీస్ చెక్ పోస్ట్ వద్ద ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. సరిహద్దులు దాటి ఇసుకను తరలించడం నిషేధమన్నారు. ప్రభుత్వ అనుమతులకు లోబడి ఇసుక రవాణా వాహనదారులు నిబంధనలు పాటించాలని సూచించారు. వాహన చోదకులు తప్పనిసరిగా రికార్డులు కలిగి ఉండాలని సీఐ వెంకటేశ్వర్లు తెలియపరిచారు. పోలీస్ సిబ్బంది తనిఖీలలో పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య ఎన్‌జీ రంగా జన్మదిన వేడుకలు

కలికిరి, నవంబరు 7, ప్రభాతవార్త:



కలికిరి మండల కేంద్రంలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం ఆచార్య ఎన్‌జీ రంగా జన్మదిన వేడుకలు కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా.మంజుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య ఎన్‌జీ రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ మంజుల మాట్లాడుతూ ఏపీలో వ్యవసాయ విశ్వవిద్యాలయంగా విద్యార్థులకు, రైతులకు 1964 నుంచి 1996 వరకు సేవలు అందించి 1996 నుంచి ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయాన్ని స్థాపించినట్లు తెలిపారు. ఎన్‌జీ రంగా పార్లమెంటేయన్‌గా రైతులకు ఆయన చేసిన సేవలను ఆమె విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.శ్రీనివాసులు, డా.పీరూసాహెబ్, డా.మాధురి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అవరాల పంటల సాగుపై సూచనలు

కలికిరి, నవంబరు 7, ప్రభాతవార్త:



కలికిరి కేవీకే నందు గురువారం అపరాల పంటల సాగుపై శిక్షణ కార్యక్రమంలో భాగంగా కేవీకే సమన్వయకర్త డా.కె.మంజుల మాట్లాడుతూ అపరాల పంటల సాగు చేయాల్సిన ఆవశ్యకత వివరించారు. పంట సాగు ఖర్చును తగ్గించుకొని అధిక ఆదాయాలను పొందవచ్చని సూచించారు. శాస్త్రవేత్త డా.పీరూసాహెబ్ మాట్లాడుతూ పురుగుల నివారణకు మొదటగా పంటలు విత్తే సమయంలో ఇమిడాక్లోప్రిడ్‌తో విత్తనశుద్ధి చేసి రసం పాల్చే పురుగులు, తద్వారా పల్లాకు తెగులు నివారణ చేపట్టవచ్చన్నారు. నేల ద్వారా సంక్రమించి వేరు కుళ్ల తెగులు, వడలు తెగులు నివారణ, వెర్రి తెగులు తదితర వాటి నివారణ పద్ధతులు వివరించారు. శాస్త్రవేత్త డా.సోమశేఖర్‌బాబు మాట్లాడుతూ అపరాల పంటల్లో అధిక దిగుబడిని అందించే రబీ రకాలు, పోషక యాజమాన్యం గురించి వివరించారు అలాగే శాస్త్రవేత్తలు డా.శ్రీనివాసులు మాట్లాడుతూ కేవీకేలో వివిధ రకాల మామిడి మొక్క అంట్లు లభిస్తాయన్నారు. వ్యవసాయ పద్ధతుల్లో సందేహాలు, సూచనల కోసం టోల్‌ఫ్రీ నెంబరు 18004250430 లేదా కేవీకే కలికిరి సమన్వయకర్త ఫోన్ నెంబర్ 8008500320ను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు మినుములు, అలసంద, అనప విత్తనాలను పంపిణీ చేశారు. కేవీకే శాస్త్రవేత్తలు, రైతులు, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

## సిటిఎం గ్రామ కార్యదర్శిగా పవన్‌కుమార్

మదనపల్లె, నవంబర్ 7 ప్రభాతవార్త :



రూరల్ మండలం సిటిఎం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పవన్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు గురువారం సిటిఎం గ్రామ పంచాయితీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో రాయచోటి నియోజకవర్గం చిన్నమండ్యం మండలం బోరెడ్డిగారిపల్లె పంచాయితీ కార్యదర్శిగా పనిచేసి బదిలీపై సిటిఎంకు వచ్చారు. ఈయన గతంలో కూడా మదనపల్లె రూరల్ మండలంలో పొన్నూటిపాలెం, కోళ్ళబైలు గ్రామ పంచాయితీ కార్యదర్శిగా పనిచేశారు. సిటిఎం గ్రామాభివృద్ధికి కృషిచేస్తానని సెక్రటరీ పవన్‌కుమార్ తెలిపారు.

## మా భూములు మాకిప్పించండి సారూ...

పెనగలూరు,నవంబర్07,ప్రభాతవవార్త :



మా భూములు మాకిప్పించండి సారూ అంటూ పి హరిబాబు, అడ్వొకెట్ గోపిగారి రెడ్డెయ్య లు కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. గురువారం వారు కలెక్టర్‌కు వారి గ్రామ సమస్యలను వివరించారు. ముఖ్యంగా తమ గ్రామంలో భూకబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటి గురించి తాహశాల్దార్, ఆర్‌డీఓ, ఎమ్మెల్యేలకు చెప్పుకున్నా వారు పట్టించుకోలేదని ఆవేధన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో బ్లాక్ ప్లాంటేషన్ అనే పేరుతో గత ప్రభుత్వంలో 7 ఎకరాల భూమిలో మొక్కలు నాటారని ప్రస్తుతం ఆ మొక్కలు పీకేసి భూమిని చదును చేసి తన స్వంత పనులకు వాడుకుంటున్న లేబాక శ్రీనివాసులు రెడ్డి దగ్గర నుంచి భూమిని తీసుకొని తమ గ్రామానికి ఇవ్వాలని తెలిపారు. ఆయన రాజకీయ అండదండలతో భూమిని కబ్జా చేసి రెవెన్యూ అధికారులతో కలసి అందరినీ ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా తమరు స్పందించి ఆయన దగ్గర నుంచి భూమిని తీసుకొని ప్రజలకు ఇవ్వాలని తెలిపిరు.

## సూపరింటెండెంట్ సేవలు ప్రశంసనీయం

మదనపల్లెక్రైమ్, నవంబర్ 7 ప్రభాతవార్త.



మదనపల్లె ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న డాక్టర్ ఎంఎస్ రాజు సేవలు ప్రశంసనీయమని మదనపల్లె ఆసుపత్రి సిబ్బంది అన్నారు. డాక్టర్ ఎంఎస్ రాజు బదిలీల్లో భాగంగా ఏలూరు జనరల్ ఆసుపత్రికి వెళ్తున్న నేపథ్యంలో గురువారం ఆసుపత్రిలో ఆయనకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది మాట్లాడుతూ డాక్టర్ ఎంఎస్ రాజు విధుల్లో ఉన్న 9 నెలల్లో ఆసుపత్రిలో వినూత్నమైన మార్పులు తెచ్చారన్నారు. అలాగే సిబ్బందిలో క్రమశిక్షణ పెంచడంతో పాటు ప్రతి ఒక్కరు సమయానికి విధులకు వచ్చేలా చూశారన్నారు. అలాగే ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఆయన్ను చూసి తాము కూడా విధుల గురించి తెలుసుకున్నామని పలువురు వైద్యులు అన్నారు. ఆయన ఆసుపత్రి నుంచి బదిలీ కావడంతో బాధగా ఉన్నప్పటికి ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారమని వారు అన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అర్ఎంఒ డాక్టర్ ప్రసాద్ రాజు, సీనియర్ వైద్యులు బాబు, గాయత్రీ, భారతి, మురళి, విష్ణువర్ధన్ తో పాటు పలు విభాగాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో రేపటి నుంచి అన్నదానం



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, నవంబర్ 7 ప్రభాతవార్త :

పట్టణంలోని అయ్యప్పనగర్‌లో వెలసియున్న శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానం నందు ఈనెల 9నుంచి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కమిటీ సభ్యులు భాస్కర్, మార్పూరి సుధాకర్ నాయుడు, జర్మనీరాజు, బాలుస్వాములు మాట్లాడుతూ ఆలయంలో శనివారం నుంచి పుష్పాభిషేకం, ద్వజారోహణం, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా జరిగేలా హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించబడుతాయన్నారు. ఆలయ అభివృద్ధికి భక్తాదులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హేమంత్, గుర్రం ఆనంద్, శివమూర్తి, కామేష్, బాలక్రిష్ణ, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయ ఉత్సవ కమిటీ నియామకం

మదనపల్లె, నవంబర్ 7 ప్రభాతవార్త :

పట్టణంలోని అయ్యప్పనగర్‌లో వెలసియున్న శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం అయ్యప్పస్వామి ఉత్సవ కమిటీ కోసం 21మందితో నియమించినట్లు ఆలయ ఈఓ రమణ తెలిపారు. నూతన కమిటీలో ఎం.సుధాకర్‌నాయుడు, భాస్కర్‌నాయుడు, శివమూర్తి, నాగభూషణంరెడ్డి, రాజ్‌భవన్‌రాజా, జర్మనీరాజు, ధంకనాచారి, శశికుమార్, ఎం.బాలక్రిష్ణ, జె.ప్రవీణ్, శ్రీనివాసులు నాయుడు, సోమశేఖర్, మహేష్, మల్లినాయక్, హెచ్ హేమంత్, రమణరావు, ఆంజినేయులు, బి.మల్లికార్జున, అంజనప్ప, ఆనందనాయుడు, ఎంసి. నరసింహులను నియామకం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కమిటీ రెండు మాసాల పాటు ఆలయ అభివృద్ధితో పాటు అన్నదానం, స్వామివారి కైంకర్యాలు జరుపుటకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సలహ మేరకు నియమించడం జరిగిందన్నారు.

## కురబలకోట మాజీ సర్పంచ్ మృతి

కురబలకోట, నవంబర్ 7 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన కురబలకోట గ్రామ మాజీ సర్పంచ్ కామకోటి రాఘవరావు(84) బుధవారం రాత్రి మృతి చెందారు. ఆయనకు చాతిలో నొప్పిరావడంతో బెంగుళూరులో మెరుగైన వైద్యంకోసం తరలించారు. అక్కడ చికిత్సలు పొందుతూ తుదిశ్వాస విడిచాడు. ఈయన 2010నుంచి 2015వరకు సర్పంచ్‌గా కొనసాగారు. ఎంఎస్‌సిచేసి ఈయన చేసిన సేవలను గుర్తించి రసాయన రంగంలో పిహెచ్‌డి పొందారు. మాజీ ఎమ్మెల్యే గట్టు నరసింగరావుకు అల్లుడు. ఈయన భార్య లక్ష్మీరాఘవ, ముగ్గురు కుమార్తెలు కలరు. కురబలకోట అభివృద్ధికి కృషి చేశారు. శనివారం కురబలకోటలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పలువురు రాజకీయ నాయకులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను ఆదిరోహించాలి

కురబలకోట, నవంబర్ 7 ప్రభాతవార్త :




విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చునని ముఖ్య అతిధి విబిహెచ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు అన్నారు. మండలంలోని అంగళ్ళు వద్ద ఉన్న విశ్వం డిగ్రీ కళాశాలలో ఆరాంబిక 23-24 ప్రెషర్స్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. నేటియువతిపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని గుర్తించుకొని విద్యను అభ్యసించాలన్నారు. ఈకార్యక్రమంలో విశ్వం విద్యాసంస్థల ఛైర్మెన్ మలిపెద్ది ప్రభాకర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రఘునాథ్‌రెడ్డి, సిబిఎస్‌సి స్కూల్ ప్రిన్సిపాల్ నౌసిరిన్‌ప్రియ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆటల పోటీల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## వాల్మీకిపురానికి ఆర్టీసి బస్సు నడపాలి

నిమ్మనపల్లె, నవంబర్ 7 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నిమ్మనపల్లె నుంచి వాల్మీకిపురానికి ఆర్టీసి బస్సు నడపాలని ఆ మార్గంలోని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ బస్సు లేకపోవడంతో వాల్మీకిపురంకు పాఠశాలలకు వెళ్ళే విద్యార్థిని, విద్యార్థులకు, ఆసుపత్రులకు వెళ్ళే రోగులకు, జిల్లా కేంద్రమైన రాయచోటికి వెళ్ళేందుకు, పుణ్యక్షేత్రమైన తిరుపతికి వెళ్లాలంటే వాల్మీకిపురంకు వెళ్ళాల్సి ఉందని, మండల వాసులు భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నా వాల్మీకిపురంకు వెళ్లాల్సి ఉందని ఇప్పటికైనా మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, ప్రజాప్రతినిధులు, అధికారులు కాని వాల్మీకిపురం బస్సు నడుపుటకు చొరవ చూపాలని కోరుతున్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ

వీరబల్లి,నవంబర్07,ప్రభాతవవార్త :

మండలంలోని దిగువరాచపల్లి పంచాయితీ పెద్దూరు కస్పా నుంచి గొల్లపల్లె, ఆరంరెడ్డిగారిపల్లెల మీదుగా వంగిమల్ల వీరబల్లి మెయిన్ వరకు సుమారు 70 మీటర్ల సిమెంట్ రోడ్డును మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాధ రెడ్డి, జెడ్పీటీసీ జయరాం, వైసిపి నాయకుడు గాలివీటి వీరనాగిరెడ్డి ఆ పంచాయితీ సర్పంచ్ నాగులమ్మ, తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమారుడు రవి మాట్లాడుతూ ఈ దారి విషయమై చాలా కాలంగా చర్య జరుగుతుండేదని అది నేటితే తీరందని తెలిపారు. ఈ కార్యక్రమమంలో ఎంపీటీసీ నాగులయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మసీదును నిర్మాణాన్ని అడ్డుకున్న గ్రామస్థులు

పెనగలూరు,నవంబర్07,ప్రభాతవవార్త :



మండలంలోని బి.కొత్తపల్లి గ్రామంలోని ముస్లిలు అదే గ్రామానికి చెందిన యస్ షామీర్ అనే వ్యక్తి ఆల్ ఏ అదిప్ అనే సంస్థ ద్వారా మరోక మసీదు నిర్మించేందుకు పూనుకున్నాడు. అది గమనించిన ఆ గ్రామ ముస్లింలు దానిని అడ్డుకునేందుకు పూనుకున్నారు. తమ గ్రామంలో ఒక మసీదు ఉండగా అందరం ఆ మసీదులోనే నమాజ్ చదువుకునే వాళ్లం, షామీర్ ఈద్గా ప్రార్థనా స్థలంలో మరోక మసీదు కట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని, ఈ మసీదు నిర్మాణం చేపట్టితే ఖచ్చితంగా తమ గ్రామంలో గొడవలు జరుగుతాయని, అక్కడ జరుగుతున్న మసీదు పనులను అడ్డుకున్నారు.

## నూతన గురు నిలయాన్ని ప్రారంభించిన కడప కథోలిక మేత్రాసన పీఠాధిపతి

లక్కిరెడ్డిపల్లి,నవంబర్07, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రాయచోటి వేంపల్లి జాతీయ రహదారిలో వెలసినటువంటి సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి ఆవరణలో నూతన గురు నిలయాన్ని గురువారం కడప కథోలిక మేత్రాసన పీఠాధిపతి రెవరెండ్ డాక్టర్ గాలిబాలి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ విజయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కథోలిక గురువుగా 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని నూతన గురు నిలయాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు లక్కిరెడ్డిపల్లి విచారణ గత 20 సంవత్సరములుగా దినదినాభివృద్ధి చెందుతూ ఉందని రాబోయే రోజుల్లో ఇంకా మెండుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలియజేశారు. అనంతరం బిషప్ గాలిబాలి ఆధ్వర్యంలో దివ్యబలి పూజను ఘనంగా సమర్పించారు.అనంతరం చర్చి ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప మేత్రసన గురువులు కన్యా స్త్రీలు,సంఘ పెద్దలు, విశ్వాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




మైదుకూరు, నవంబర్ 07, ప్రభాతవార్త:

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగు ఈనెల 11వ తేదీన జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.స్థానిక మార్కెట్ కూడలి నందు భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లింగన్న భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి బి పీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఇసుక తవ్వకం ప్రవేట్ వ్యక్తులకు ఇవ్వడం నిలిపివేయాలని ప్రభుత్వమే ఇసుక ర్యాంపులను నడపాలని ఇసుకపై ఉన్న అన్ని రకాల పనులు ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని అమలు చేయాలని భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పున ప్రారంభించాలని పెండింగ్ లో ఉన్న 42,000 క్లైములకు నిధులు మంజూరు చేయాలని సిమెంటు ఐరన్ కలప ఎలక్ట్రికల్ పెయింట్స్ స్టోన్ లాంటి గృహపకరణాల ధరల నియంత్రణ చేయాలని పై డిమాండ్ల సాధన కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ఆందోళనను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, చిన్ని, శ్యామ్, సుబ్బయ్య, భాష, పుల్లయ్య మరియు భవన కార్మికులు పాల్గొన్నారు.

## 22వ జాతి మహాసభలను జయప్రదం చేయండి

లక్కిరెడ్డిపల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త:




స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం మహిళా సమాఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా స్వేచ్ఛ సమానత్వం సాధికారతను ఆకాంక్షిస్తూ మహిళా సమస్యల పరిష్కారం కోసం ఏడు దశాబ్దాలకు పైగా పలురూపాలలో ఉద్యమిస్తూ ఫలితాలు సాధిస్తూ ప్రజల మండల పొందుతున్న భారత జాతీయ మహిళా సమాఖ్య 22వ మహాసభలు 2024 డిసెంబర్ 6 తేదీ నుండి 9వ తేదీ వరకు దేశ రాజధాని ఢిల్లీ మహానగరంలో జరుగుతున్నయి.. ఈ జాతీయ మహాసభలు విజయవంతంకై ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కే ఓబులేష్ గణేష్ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మండల నాయకురాలు ప్రమీల స్వర్ణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జొన్న, మినుము పంటలలో సస్యరక్షణ చర్యలుపై రైతులకు సూచనలు

### జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు



మైదుకూరు, నవంబర్ 07, ప్రభాతవార్త:

మైదుకూరు మండలంలోని శివపురం రైతు సేవా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు సందర్శించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం జొన్న, మినుము, పంటలలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. రైతులకు జొన్న పంటను సందర్శించి కత్తెర పురుగు నివారణకు డెలిగేట్ లేదా బార జెడ్ 2.5 యం.యల్, నీటికి కలిపి పిచికారి చేయాలని, ఆముదము, బంతి లాంటి ఎర్ర పంటలను జొన్న మొక్కజొన్నలలో చుట్టూ కంచ పంటగా వేసుకోవాలని సూచించారు. మినుములో లద్దె పురుగు నివారణకు ఫ్లూ బెండమైడ్ 2.0 యం ఎల్, లీటర్ నీటికి కలిపి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ల్యాబ్ ను సందర్శించి విత్తనాలు మరియు ఎరువుల నమూనా పరీక్షల ఫలితాలు మరియు పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ కృష్ణమూర్తి, ఏవో పసల ప్రసన్న, మరియు రైతు సేవా కేంద్రం సిబ్బంది హరిత, బేబీ, దేవి మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించి చేసిన పిడి

చిన్నమండెం,నవంబర్ 07, ప్రభాతవార్త:



మండలంలోని కేశాపురం గ్రామ పంచాయతీ సద్దలగుట్ట పల్లెలో జరుగుతున్న ఉపాధి పనులను పిడి వెంకటరత్నం గురువారం పరిశీలించారు. పనులను పరిశీలించి కూలీల మస్టర్‌ను చేసి పనుల నాణ్యతను పరిశీలించారు. ఆయన వెంట ఎపిఓ మాధవి, ఇసి సూర్యప్రకాశ్‌రెడ్డి, టిఏ నాగరాజు, ఎఫ్ఎలు తదితరులు ఉన్నారు.

## డీసీఎం పవన్ వ్యాఖ్యలను వక్రీకరించడం తగదు

ప్రొద్దుటూరు నవంబర్ 7 ప్రభాతవార్త




శాంతిభద్రతల మహిళల రక్షణపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించడం మాజీ ఎమ్మెల్యే రాజమల్లు శివప్రసాద్ రెడ్డికి తగదని జనసేన ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు జిలానీ బాష తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కూటమి ప్రభుత్వం పాలనలో 100 మంది అమ్మాయిల మాన ప్రాణాలు పోయాయని చెప్పడంపై ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాల డాటా ఉందా అని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో 30 వేల నుంది అమ్మాయిలు అదృశ్యమైపోయారని, తమ నాయకుడు పవన్ కళ్యాణ్ డేటాతో సహా బయట పెట్టి చూపించారని, అలా ఆయన కూడా చూపించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పోలీసుల పనితీరు ఎలా ఉన్నదని తమ నాయకుడు ప్రశ్నించాడని, వాళ్ల పనితీరు ఇంకా మెరుగు పడలేదనే చెప్పాడని, అంతేకానీ ప్రభుత్వం దారుణంగా విఫలం అయిందని ఏ నాడు చెప్పలేదని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం వ్యాఖ్యలకు పెడార్థాలు తీయడం రాచమల్లుకే చెల్లిందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఒక ఎక్సైజ్ పోలీస్ అధికారి రాచమల్లు మనిషిని దొంగ సారాతో పట్టుకుంటే ఆయన ఎలా బెదిరించారో మర్చిపోయారా అన్నారు. అలాంటి పనులు చేయకూడదనే తమ నాయకుడు చెప్తున్నాడని, ఇదే ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణా చేసే వ్యక్తులు ఒక మహిళ పోలీస్ అధికారిని పై దాడి చేసిన వారి మీద చర్యలు తీసుకోవడానికి పోతే రాళ్ల దాడి చేసిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. గత ఎన్నికల ముందు మా అమ్మ చెప్పింది పేదవారికి అన్నం పెట్టమని, తాను 11 సంవత్సరాలు అధికారంతో, రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజల కోసం ఉచితంగా రాచమల్లు వారి రాజన్న భోజనం పెడతానని చెప్పి సంవత్సరం తిరగకుండానే, నేడు అధికారం, పదవీ కోల్పోగానే దుకాణం ఎత్తేశారని విమర్శించారు. ఒకవేళ హోం మినిస్ట్రీ జనసేనాని పవన్ కళ్యాణ్ తీసికొనే పరిస్థితి రాకూడదనే ఆయన చెప్పారని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిరంజీవి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

### ప్లాస్టిక్ విక్రయాయాలపై

## మున్సిపల్ అధికారుల దాడులు

150 కిలోల ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం



ప్రొద్దుటూరు నవంబర్ 7 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ విక్రయిస్తున్న దుకాణాలపై మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించి 15 కిలోల ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. గురువారం పట్టణంలోని శివాలయం వీధి కోనేటికాల వీధి గాంధీ రోడ్డు తదితర ప్రాంతాలలో ఎస్యుపి ప్లాస్టిక్ పై దాడులు నిర్వహించామన్నారు ఈ దాడులలో ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు అలాగే పట్టణమునందు వ్యాపారులు ఎవరైనా 120 మైక్రాన్ కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు ప్లాస్టిక్ గ్లాసులు వాడకూడదని మరియు అమ్మకూడదని తెలిపారు అలా ఎవరైనా వాడినట్లయితే దాడులు చేస్తామని హెచ్చరించారు ఈ జాడులలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు కవర్లు గ్లాసులు స్వాధీనం చేసుకోవడమే కాకుండా నిబంధనల మేరకు జరిమానా విధిస్తామని తెలిపారు.

## సభ్యత్వ నమోదులో రాజంపేటకు రెండో స్థానం : సుగవాసి



రాజంపేట,నవంబర్ 07,ప్రభాత వార్త :

తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సుగవాసి బాల సుబ్రమణ్యం వర్గం రోజు రోజుకు ముందుకు దూసుకు పోతుంది. ఈ సందర్భంగా బుధవారం రాజంపేట మండలంలోని కూచివారిపల్లి పంచాయితీలో సుగవాసి ఆద్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదుకు గ్రామంలో మహిలలు ఎంతో ముందుకు వచ్చి సభ్యత్వ నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలో కోడూరు మొదటి స్థానంలో ఉంటే రాజంపేట రెండవ స్థానంలో ఉందన్నారు. రూ.100లు పొందిన సభ్యునికి రూ.5లక్షలు భీమా తెలుగు దేశం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గతంలో ఈ భీమా రూ.2లక్షలు ఉంటే ఈ దపా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దానిని రూ.5లక్షలు చేశారన్నారు. ప్రతి పల్లెలోనూ సభ్యత నమోదుకు విశేష స్పందన లభించి ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు. ఇప్పటి వరకు సుగవాసి ఆద్వర్యంలో 11వేల సభ్యత్వాలు నమోదయ్యాయని, రాష్ట్రంలో రాజంపేట నియోజకవర్గానికి సభ్యత్వ నమోదులో మొదటి స్థానం వచ్చేందుకు కృషి చేస్తానని దీనికి అందరి సహకారం అవసరమని తెలిపారు.

## శాప్ చైర్మెన్‌కు ఘన సన్మానం

రాజంపేట,నవంబర్ 07,ప్రభాత వార్త :



రాష్ట్ర శాప్ చైర్మెన్ రవి నాయుడుని గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు రాజంపేటలో స్పోర్ట్స్ ను, గేమ్స్ ను ప్రోత్సహిస్తూ వాటిలో మంచి నైపుణ్యాన్ని సాధించేందుకు క్రీడాకారులు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు పాఠశాల, కళాశాల మైధానంలో అన్ని కోర్టులు ఏర్పాటు చేయించాలన్నారు. దీని కోసం నిధులు కేటాయించి ఆదుకోవాలని తెలుగుదేశం నాయకులు, శాప్ చైర్మెన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు లోక్మీనారాయణ, గీతాంజలి విధ్యాసంస్థల అధినేత తెలుగుదేశం నాయకుడు వెంకట్రమణ, విశ్రాంత వ్యాయామ అధికారి షామీర్ భాష, పట్టణ మాజీ అధ్యక్షుడు సంజీవరావు, తెలుగు యువత రాష్ట్రనాయకుడు రేవూరి నరశింహ, నాగినేనినాగేశ్వరావు, రమణ పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన

కాశినాయన,నవంబర్ 7 (ప్రభాతవార్త):

మ ఒడలంలోని నరసాపురం లో గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో డాక్టర్ పుష్ప మాట్లాడుతూ క్యాన్సర్‌పై విజయం సాధించాలంటే స్క్రీనింగ్‌తోనే సాధ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్యానర్ గురించి తెలుసుకుని ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ ర్యాలీలో సూపర్‌వైజర్‌లు, వైద్యులు, ఏఎన్ఎంలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రాలు పటిష్టంగా నిర్వహించాలి

సిడిపిఓ సుజాత



మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, నవంబర్ 7 ప్రభాతవార్త :

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ పటిష్టంగా జరపాలని సిడిపిఓ సుజాత తెలిపారు. గురువారం మదనపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు మదనపల్లె రూరల్, అర్బన్, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాలకు చెందిన అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ప్రీ స్కూల్ పిల్లలు, తల్లులు, గర్భవతులు, బాలింతలకు సంబంధించిన అంగన్‌వాడీ కార్యక్రమాలు, వాటి నిర్వహణ, ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని పిల్లలకు సకాలంలో అందజేయాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐసిడిఎస్ స్టాఫ్‌కు రుతుపరిశుభ్రతపై అవగాహన కల్పించాలి. మహిళలు రుతుస్రావణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం, దేశాభివృద్ధి

నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్



షర్మిలను అభినందిస్తున్న దృశ్యం

మదనపల్లె, నవంబర్ 7 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం, దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని నియోజకవర్గ నాయకులు షేక్ రెడ్డిసాహెబ్ తెలిపారు. గురువారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీనే దేశానికి దిశ, దశా చూపించే దిక్సూచి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పిసిసి అధ్యక్షురాలు వివరించిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలహీన పడడానికి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి లేకపోవడమే కారణం అన్నారు. రాష్ట్రంలో రెండు సార్లు వరుసగా కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చిన ఘనత వైఎస్‌కే దక్కిందన్నారు. గత పదేళ్ళుగా కాంగ్రెస్‌కు గడ్డు పరిస్థితిలు ఎదుర్కొంటున్న సమయంలో రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలుగా షర్మిల బాధ్యతలు చేపట్టడంతో పార్టీ బలోపేతం అవుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈవిఎంల విధానాన్ని రద్దుచేసి బ్యాలెట్ పద్దతులో ఎన్నికలు జరిగేలా చూడాలని ఆయన పిసిసి చీఫ్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్యజిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్, మహమ్మద్, రామక్రిష్ణారెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## తోపుడుబండ్ల కార్మికులకు కౌన్సెలింగ్

కాశినాయన,నవంబర్ 7 (ప్రభాతవార్త):



పోరుమామిళ్ల పట్టణంలోని తోపుడుబండ్ల వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో పోలీసుస్టేషన్‌లో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఐ, ఎస్ఐలు వారికి సూలు సూచనలు ఇస్తూ నిబంధనలు అతిక్రమించరాదని, పెద్దగా మైకులు పెట్టవద్దని, వ్యాపారులు ఒకే ప్రాంతంలో తోపుడుబండి ఏర్పాటు చేసుకుని వ్యాపారం నిర్వహించుకోవాలన్నారు. రోడ్డుకు అడ్డంగా బండ్లను పెట్టి వాహనదారులు, పాదచారులకు ఇబ్బంది కలిగించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు పేరయ్య, సఫా తోపుడు బండ్ల నాయకులు మహమ్మద్ రఫి పాల్గొన్నారు.

## ఆంజనేయనగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం

: మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



బద్వేలు అర్బన్,నవంబర్ 7 (ప్రభాతవార్త):

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని ఆంజనేయనగర్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను గురువారం మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నరసింహారెడ్డి పరిశీలించారు. అనంతరం వారుమాట్లాడుతూ 10వ వార్డు ఆంజనేయనగర్‌లో సరస్వతి పాఠశాల సందులో నెలకొన్న డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వార్డులో ఖాళీగా ఉన్న స్థలాలలో చెత్త, చెదారాన్ని తొలగించకపోతే జరిమానా విధిస్తామన్నారు. డ్రైనేజీ కాలువలపై ఎక్కడపడితే అక్కడ కట్టడాలు కట్టడం వలన మురికి కాలువలు నిండినపుడు చెత్తా, చెదారం తొలగించాలంటే ఇబ్బందికరంగా ఉంటుందని ప్రజలందరూ సహకరించి డ్రైనేజీలపై ఎలాంటి కట్టడాలు కట్టరాదన్నారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం అశోక్‌నగర్ మరియు నెల్లూరు రోడ్డు ప్రధాన రహదారులలో తిరుగుతూ రోడ్లపై చెత్తవేసిన షాపుల యజమానులకు షాపుల వద్ద చెత్త వేస్తే జరిమానా విధిస్తామన్నారు. అలాగే మున్సిపాలిటీకి కట్టవలసిన బకాయిలను సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీవో సతీష్‌కుమార్, మున్సిపల్ ఏఈ మహేష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తుల అరెస్టు

కాశినాయన,నవంబర్ 7 (ప్రభాతవార్త):

పోరుమామిళ్ల మండలంలోని టేకూరుపేట గ్రామం, గాజా బావి వద్ద మంగతాయి జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ ఆర్‌వి. కొండారెడ్డి తెలిపారు. గురువారం తమకు రాబడిన సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుంచి 11వేలు డబ్బులతో పాటు 52 పేకముక్కలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడులలో హెడ్ కనిస్టేబుల్ దుర్గా మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణరెడ్డిపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్ మృతి

సంబేపల్లె, నవంబరు 7, ప్రభాతవార్త:



సంబేపల్లె మండలం నారాయణరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ శానంపల్లి వెంకట సుబ్బయ్య నాయుడు గురువారం రాత్రి మృతి చెందారు. ఈయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. ఈయన పార్థివ దేహం నారాయణరెడ్డిపల్లి పంచాయతీ ఎర్రగుంట్లలో శుక్రవారం ఉదయం 11 గంటలకు దహన సంస్కారాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.

## వాసవి, వనితా క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల వితరణ

బద్వేలు అర్బన్ ,నవంబర్ 7 (ప్రభాతవార్త):



వాసవి చేయూత పథకం ద్వారా గురువారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో వాసవి, వనితా క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో పలువురు ఆర్య వైశ్య మహిళల స్వయం ఉపాధికొరకు ఉచిత కుట్టుమిషన్ల వితరణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, దొంతంశెట్టి జయ కుమార్, చాటకొండు వెంకటసుబ్బయ్య చేతుల మీదుగా పలువురికి కుట్టుమిషన్లు అందజేశారు. 11 మంది మహిళలు కుట్టుమిషన్లకు దరఖాస్తులు చేసుకోగా వారిలో డ్రిప్ ద్వారా వచ్చిన 6 మంది మహిళలు వల్లంకొండు రుక్మిణి, కొలిశెట్టి సత్యావతి, అనుమలశెట్టి స్వర్ణలత, విజయలక్ష్మి, పరిటాల అనురాద, మాకం లక్ష్మి ప్రసన్న అనే మహిళలకు మిషన్ల వితరణ చేపట్టారు మరో ఐదు మందికి అమ్మవారి సన్నిదిలో ఒడిబియ్యం చెల్లంపు కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ వాసవి, వనితాక్లబ్ ఆధ్వర్యంలో మహిళల స్వయం ఉపాధికొరకు కుట్టు మిషన్లు ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం వాసవిక్లబ్ అధ్యక్షులు మేథాహల్ భార్గవ్, సెక్రటరీ సుధాకర్, ట్రెజరర్ వినోద్ కుమార్, వనితాక్లబ్ అధ్యక్షురాలు అక్కిశెట్టి జ్యోతిర్మయి, సెక్రటరీ పబ్బతి శ్రీదేవిలు మాట్లాడుతూ వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు రవిచంద్రన్ పిలుపు మేరకు 6 రాష్ట్రాలలో సుమారు వెయ్యి వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఒకేరోజు కోటి సీడ్‌బాల్స్ సేకరణ కార్యక్రమంలో బద్వేలు వాసవి, వనితాక్లబ్ సేవలను వారు అభినందించినట్లు తెలిపారు. వాసవిచేయూత పథకం ద్వారా పలువురు దాతల సహకారంతో కుట్టుమిషన్లు అందించాని, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు దేవతిలలిత, బచ్చు సుధాకర్, అనుమలశెట్టి సిద్దయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో దూసుకుపోతున్న బీజేపీ

బద్వేలు ,నవంబర్07 (ప్రభాతవార్త):



నియోజకవర్గంలో సభ్యత్వ నమోదులో బీజేపీ దూసుకుపోతుందని ఆ పార్టీ కడప జిల్లా పార్లమెంటు కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డిలు పేర్కొన్నారు. గురువారం బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ ఆధ్వర్యంలో బద్వేలులో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సుబ్బరాయుడు, వెంకటసుబ్బారెడ్డిలు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 90వేలనుంచి లక్షకు పైగాసభ్యత్వాలు నమోదుతో పార్టీ దూసుకెళుతుందన్నారు. మరిన్ని క్రియాశీలక సభ్యత్వాల కొరకు శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ వారం నుంచి 100కు పైగా సభ్యత్వాలు చేసిన వారికి క్రియాశీలక సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. పార్టీని గ్రామగ్రామాలలో పటిష్టం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడాలన్నారు. ఇప్పటికే పలుచోట్ల బీజేపీకి అనేక మంది మద్దతు పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారన్నారు. ఈ అభిమానం ఇలాగే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గురుశేఖర్, మండల అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి, ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య, బొమ్మన రామసుబ్బయ్య, బాలకృష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

బద్వేలు అర్బన్,నవంబర్ 7 (ప్రభాతవార్త):



మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన వనం పెంచలబాబు కుటుంబాన్ని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సుధ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పెంచలబాబు మంచితనానికి మారుపేరుగా ఉంటూ పార్టీ బలోపేతానికి వారి వంతుశక్తివంచన లేకుండా కృషిచేశారని అలాంటి వ్యక్తి గుండెపోటుతో మృతి చెందడం పార్టీకి తీరని లోటని, వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణ, వార్డు ఇన్‌చార్జి నిమ్మకాయల గురివిరెడ్డి, సరిటాల మౌలాలి, చెన్నయ్యతో పాట పలువురు వార్డు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

: ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్, నవంబర్ 07 (ప్రభాతవార్త):



బద్వేలు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. గురువారం ఎన్జీవో కాలనీలో వైసీపీ పార్టీ కార్యాలయంలో పలువురు వైసీపీ నాయకులు పలు సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సుధ కార్యాలయానికి వచ్చిన వారి సమస్యలను తెలుసు కుని ఆయా సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఆఅధికారులను ఆదేశించారన్నారు. అనంతరం దళిత సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటు చేస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వి గ్రహ ఏర్పాటు గురించి కమిటి ఆధ్వర్యంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పెద్దపోలిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, కేశవరెడ్డి, రఘురామరెడ్డి, కౌన్సిలర్లు రమేష్‌బాబు, ఓబు ల్‌రెడ్డి, ఆసుపత్రి కమిటి మెంబర్లు నారాయణ, దళిత నాయకులు చెంద్రాయు డు, మునెయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిబిటి స్టార్ స్టేటస్‌లో ప్రొఫెసర్ రామకృష్ణ అదితి ఉపన్యాసం

కడప,నవంబర్07,ప్రభాతవవార్త :

నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో గురువారం జంతు శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో డిబిటి స్టార్ స్టేటస్ కార్యక్రమమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాగంగా మొదటగా ప్రారంభం కార్యక్రమమంలో ప్రిన్సిపాల్ డా రవీంద్రనాధ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి అహర్నిశలు కష్టపడాలని గొప్ప శాస్త్రవేత్తల యొక్క అనుభవాలు, ఉపన్యాసాలు ముఖ్యంగా విద్యార్థి దశలో ఎంతగానో తోడ్పడతాయని తెలియజేశారు. అనంతరం ప్రముఖ వక్తగా విచ్చేసినటువంటి ప్రొపెసర్ రామకృష్ణ మాట్లాడుతూ తన జీవితంలో ఉన్నత దశను చేరుకోవడానికి నిరంతర శ్రమ ఏ విధంగా ఉపయోగపడింది అలాగే ఇప్పుడున్న అధునాతన టెక్నాలజీ అనేది ఏ విధంగా విధ్యార్థులకు ఏవిధంగా వవిధ్యార్థులకు ప్రాముఖ్యంగా బయోటెక్నాలజీ మరియు బయో ఇన్ఫర్మేటిక్స్ పరిశోధనలలో ఏ విధంగా ఉపయోగపడుతుంది అనే విషయాలను వివరించారు. నూతన పరిశోధనలు పరిష్కార మార్గాలను సూచించడంలో ఏవిధంగా మనిసి మనుగడకు ఉపయోగపడతాయి అనే అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో డిబిటి కోఆర్డినేటర్ డాక్టర్ సావిత్రి మాట్లాడు తూ పరిశోధనల యొక్క ప్రాముఖ్యతలు అలాగే పరిశోధనలు మానవులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపగలవని తెలియజేశారు. జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.రవిశేఖర్ మాట్లాడుతూ అనుభవజ్ఞులు అనుభవాలు విధ్యార్థులను ఎంతగానో ప్రోత్సహిస్తాయని ప్రతి విధ్యార్థి తనకంటూ ఒక గమ్యాన్ని నిర్దేశించుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవేష్, అధ్యాపకులు నాగేంద్ర కుమార్ మహేష్, అపర్ణ, కల్పన, విధ్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## భర్త ప్రియురాలిపై 498ఎ వ్యాజ్యము కుదరదు

(ముంబై హైకోర్టు తీర్పు)

బద్వేలు లీగల్, నవంబరు 07 ప్రభాతవార్త :

ఐపిసి సెక్షన్-498ఎ క్రింద భర్త ప్రియురాలిపై గృహ హింస కేసు నమోదు చేయడం కుదరదని ముంబై హైకోర్టు ఒ కేసులో స్పష్టం చేసింది. భర్త బందువులకు మాత్రమే సెక్షన్-498ఎ వర్తిస్తుందని, ఈ కేసులో భర్త ప్రియురాలు అతడికి బందువు కాదు, కాబట్టి ఆమెపై గృహ హింస కేసు నమోదు చేయడానికి వీల్లేదని ముంబై హైకోర్టు ఇటీవల తేల్చి చెప్పింది. ఈ కేసులో పోలీసులు నమోదు చేసిన చార్జి షీటును కూడా కొట్టివేసింది (వైశాలి జాన్‌బాజి గవండే ఎదిరి స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర అండ్ అదర్స్ క్రిమినల్ అప్లికేషన్1 (ఏపిఎల్).

## సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్ 2024



కడప, నవంబర్ 7 ప్రభాతవార్త:

వైఎస్ఆర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ మెన్ అండ్ ఉమెన్ సీనియర్ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నవంబర్ 8,9,10 వ తేదీలలో కర్నూలు జిల్లాలోని నంద్యాలలో జరిగే పోటీలకు గాను కె యస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కాలేజీలో 3 వ సంవత్సరం ఈసీ ఈ చదువుతున్న రేనాటి భార్గవి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి గారు అభినందిస్తూ నేషనల్స్ కు అర్హత సాధించి కప్పు గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి గారు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ ఎన్ ప్రసాద్ గారు కళాశాల పీ డీ లు టీ.నారాయణ గారు మరియు బి.వంశీ నాయక్ గారిని అభినందించారు.

## ముళ్ల పొదలతో ప్రయాణికులకు ఇబ్బందులు

ముద్దనూరు, నవంబర్ 07, ప్రభాతవార్త:

ముద్దనూరు పట్టణ పరిధిలోని కొత్త బస్టాండ్ నుంచి పోలీస్ స్టేషన్ కు వెళ్లే రహదారి వెంబట ముళ్లపొదలు పెరిగి ప్రయాణికులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆర్టీసీ బస్సులో వెళ్లే ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముళ్ల పొదలను తొలగించాలని, స్థానిక ప్రజలు, వాహన చోదకులు అధికారులను కోరుతున్నారు. ఈ సమస్యపై పంచాయతీ ఈవో నరసింహులు వివరణ కోరగా ముళ్లపొదలను వెంటనే తొలగిస్తామని తెలిపారు.



## క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన అవసరం

లక్కిరెడ్డిపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త

క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోణంపేట వైద్యాధికారి సిద్దయ్య పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా మహిళల్లో వచ్చే బ్రెస్ట్‌క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ల గురించి ప్రొజెక్టర్ల ద్వారా విద్యార్థులకు వివరించారు. ఊబకాయం, సరైన వ్యాయామం లేకపోవడం, మద్యం సేవించడం, దూమపానం వంటి అలవాట్ల వలన క్యాన్సర్‌వ్యాధి వస్తుందన్నారు. సరైన అలవాట్లను అలవర్చుకుంటే క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిపై స్క్రీనింగ్ టెస్టుల గురించి తర్వాత స్వీయపరీక్ష నిర్వహించుకోవడంపై వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి గురించి వివరించడానికి పప్పెట్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రవీంద్ర, సూపర్వైజర్ సరస్వతి చేల్లు చంద్రశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా

రామాపురం, రాయచోటి అర్బన్, రాయచోటి రూరల్, బి.కొత్తకోట, పి.టిఎం., వాయల్పాడు, కలకడ

కడప జిల్లా

మైలవరం, మైదుకూరు రూరల్, కలసపాడు, పోరుమామిళ్ల, జమ్మలమడుగు రూరల్‌న

మీ పూర్తి బయోడేటాతో 9వ తేది శనివారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086